Bhavani Publication Trust
https://prajatheerpudaily.com

# ప్రజాతీర్పు

The people's Verdict

తెలుగు జాతీయ దినపత్రిక

రిపోర్టర్లు కావలెను
అధునాతన సాంకేతికతతో..
ఎప్పటి వార్తలు అప్పుడు అందించేందేందుకు
మీ ముందుకు వచ్చిన
ప్రజా టెలివిజన్
యూట్యూబ్ చానల్‌లో పని చేయుటకు
రిపోర్టర్లు కావలెను. ఎలాంటి టార్గెట్లు ఉండవు.
నిత్యనూతనంగా వార్తలు, లైవ్‌లు అందించడమే మీ పని..
సంప్రదించండి: 8309979541, 9494659622
మా యూట్యూబ్ చానల్‌ను సపోర్ట్ చేయండి
8309979541
ప్రజా టెలివిజన్
తాజా వార్తలు, అప్‌డేట్,
లైవ్ ప్రోగ్రామ్‌ల కోసం లైక్, షేర్, సబ్‌స్క్రైబ్

సంపుటి : 26 | సంచిక : 139 | హైదరాబాద్ | శనివారం 11 ఏప్రిల్ 2026 | పేజీలు : 8 | వెల : రూ. 1/-

Cerculated From : KARIMNGAR, HYDERABAD, WARAGAL, RANGAREDDY, MAHABOOBNAGAR, THIRUPATI, GUNTUR, KURNOOL, ANATAPUR, VISAKAPATNAM, CHENNAI, BANGALOOOR



## మోదీ పొలిటికల్ గేమ్

### ఎన్నికల్లో లబ్ధి కోసమే.. పార్లమెంట్ ప్రత్యేక భేటీ

### సీడబ్ల్యూసీ సమావేశంలో మల్లికార్జున ఖర్గే

న్యూఢిల్లీ: చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్ల అంశంపై కేంద్రంలోని మోదీ ప్రభుత్వం అనుసరిస్తున్న తీరుపై ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. సుదీర్ఘ కాలం మౌనంగా ఉండి, ఇప్పుడు అకస్మాత్తుగా పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలను ఏర్పాటు చేయడం వెనుక కేవలం ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో రాజకీయ లబ్ధి పొందాలనే కుతంత్రం దాగి ఉందని మండిపడ్డారు. శుక్రవారం ఢిల్లీలోని ఇందిరా భవన్‌లో జరిగిన కాంగ్రెస్ కార్యవర్గ సమావేశం (సీడబ్ల్యూసీ)లో ఆయన ప్రారంభోపన్యాసం చేశారు. కేంద్రం వైఖరిని ఎండగట్టారు. సమావేశంలో లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, సంస్థాగత వ్యవహారాల ఇన్‌చార్జ్ కేసీ వేణుగోపాల్, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, హిమాచల్ ప్రదేశ్ సీఎం సుఖ్వీందర్ సింగ్ సుక్కు, కీలక నేతలు ప్రియాంకా గాంధీ, జైరాం రమేష్,

- మిగతా 2వ పేజీలో

## బీఆర్ఎస్ దెబ్బ..

# కాంగ్రెస్ అబ్బా!

### మంత్రులే లక్ష్యంగా ఆరోపణలు.. కౌంటర్ ఇవ్వలేకపోతున్న హస్తం పార్టీ

### పొంగులేటి టార్గెట్ అందుకేనా?.. జీవన్‌రెడ్డి చేరికతో మరింత బలం

అధికార కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య మాటల యుద్ధం జరుగుతోంది. అధికారంలో ఉన్న పార్టీపై ప్రతిపక్షాలు విమర్శలు చేస్తూనే ఉంటాయి. వాటికి ధీటుగా అధికార పక్షమూ సమాధానం ఇస్తూనే ఉంటుంది. కానీ, తెలంగాణలో మంత్రులే లక్ష్యం చేసుకుని బీఆర్ఎస్ అగ్రనేతలు కేటీఆర్, హరీశ్ రావులు చేస్తున్న విమర్శలకు కాంగ్రెస్ సరైన కౌంటర్ ఇవ్వలేకపోతోందన్న భావన వ్యక్తమవుతోంది.



(ప్రజాతీర్పు ప్రతినిధి, హైదరాబాద్)

వారు అధికార పక్షంపై చేస్తున్న విమర్శనాస్త్రాలు చర్చనీయాంశంగా మారుతున్నాయి. బీఆర్ఎస్ సరైన వ్యూహంతో ముందడుగు వేస్తుంటే కాంగ్రెస్ దానికి కౌంటర్ ఇవ్వడంలో కొంత వెనుకబడిందనే రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.

**బీఆర్ఎస్ దూకుడు :** తెలంగాణలో అధికారం కోల్పోయిన తర్వాత బీఆర్ఎస్ పార్టీ ఎన్నడూ లేనంత దూకుడును ప్రదర్శిస్తోంది. ముఖ్యంగా రెవెన్యూ , గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిపై గత కొన్ని రోజులుగా బీఆర్ఎస్ నేతలు చేస్తున్న మైనింగ్, భూ కబ్జా ఆరోపణలు ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. కేవలం ఆరోపణలు చేయడమే కాకుండా, గవర్నర్‌కు ఫిర్యాదు చేయడం, అసెంబ్లీలో నిరసనలు తెలపడం ద్వారా బీఆర్ఎస్ ఈ అంశాన్ని ప్రజల్లో చర్చనీయాంశంగా మార్చగలిగింది. ఒక ఆరోపణపై మంత్రి స్పందించే లోపే మరో కొత్త అంశాన్ని తెరపైకి తెస్తూ, మంత్రులను ఆత్మరక్షణలో పడేసే వ్యూహాన్ని బీఆర్ఎస్ సమర్థవంతంగా అమలు చేస్తోంది. ప్రతిపక్షం ఇంతగా విరుచుకుపడుతున్నా, కాంగ్రెస్ మంత్రుల నుంచి ఆశించిన స్థాయిలో ప్రతిదాడి కనిపించడం లేదు. పొంగులేటి శ్రీనివాసరెడ్డి వంటి ఒకరిద్దరు

- మిగతా 2వ పేజీలో



## మామూలుగా లేవు ఎండలు

### 10 జిల్లాల్లో 41 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు

### నేటి నుంచి మరింత తీవ్రం

హైదరాబాద్: రాష్ట్రంలో ఎండల తీవ్రత ఒక్కసారిగా పెరిగింది. గురువారం ఉదయం 10 గంటల నుంచే వేడి, ఉక్కపోత ప్రారంభమయ్యాయి. మధ్యాహ్నానికి ఆరుబయట ఉండలేని పరిస్థితి ఏర్పడింది. సాధారణంకన్నా 2 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు పెరిగాయి. 26 జిల్లాల్లో 40 డిగ్రీల సెల్సియస్‌పైన నమోదయ్యాయి. 10 జిల్లాల్లో ఏకంగా 41.1 నుంచి 41.8 డిగ్రీల మధ్య ఉష్ణోగ్రతలున్నాయి. అత్యధికంగా నల్గొండ జిల్లా గుడిపల్లి మండలంలో 41.8 డిగ్రీలు నమోదయింది. జగిత్యాల జిల్లా ధర్మపురి, నిజామాబాద్ జిల్లా మోస్రలలో 41.6, ఖమ్మం అర్బన్, నిర్మల్ జిల్లా మామడలలో 41.5 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. రాష్ట్రంలో శుక్ర, శని, ఆదివారాల్లో ఎండల తీవ్రత మరింత పెరుగుతుందని

- మిగతా 2వ పేజీలో




## 6 నెలల్లోనే ఉమ్మడి పౌరస్మృతి

### పశ్చిమ బెంగాల్‌లో అధికారంలోకి వస్తే చొరబాట్లకు అడ్డుకట్ట

- యువత, రైతు, ఉద్యోగుల సంక్షేమానికి ప్రాధాన్యం
- మహిళలకు నెలకు రూ.3 వేల చొప్పున ఆర్థిక సాయం
- ఉద్యోగాలు వచ్చేదాకా యువతకు నెలకు రూ.3 వేలు
- పూర్తిగా మహిళా పోలీసులతో 'దుర్గా సురక్ష స్క్వాడ్'ఏర్పాటు
- బీజేపీ మేనిఫెస్టో విడుదల చేసిన అమిత్ షా

కోల్‌కతా: పశ్చిమ బెంగాల్‌లో అధికారంలోకి వస్తే ఆరు నెలల్లోనే ఉమ్మడి పౌరస్మృతి(యూసీసీ) అమలు చేస్తామని బీజేపీ ప్రకటించింది. పొరుగుదేశాల నుంచి చొరబాట్లకు పూర్తిగా అడ్డుకట్ట వేస్తామని స్పష్టంచేసింది. రాష్ట్రంలో ప్రధానంగా మహిళలు, యువత, రైతులు, ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యం ఇస్తామని వెల్లడించింది. వారి కోసం సంక్షేమ పథకాలను విస్తరింపజేస్తామని హామీ ఇచ్చింది. బెంగాల్‌లో బీజేపీ

- మిగతా 2వ పేజీలో

## కేసీఆర్ ఫోన్, పరుగులు పెట్టిన ఆఫీసర్లు

### సిద్దిపేట జిల్లాలో పంటలకు సాగునీరు.. హుటాహుటిన విడుదల



(ప్రజాతీర్పు ప్రతినిధి, రంగారెడ్డి జిల్లా)

పనులు పరుగులు పెడతాయని సిద్దిపేట జిల్లా కొండపోచమ్మ సాగర్ సాక్షిగా తేలిపోయింది. "సారు ఫామ్ హౌస్ కే పరిమితమయ్యారు" అని విమర్శించే ప్రత్యర్థులకు, "ఆయన ఎక్కడున్నా శాసించగలరు" అని కేసీఆర్ తన స్టైల్‌లో సమాధానమిచ్చారు. సిద్దిపేట జిల్లా ములుగు మండలంలోని కొట్యాల, అల్లీనగర్, అడవి మజీద్, క్షీరసాగర్ వంటి గ్రామాల్లో వందలాది ఎకరాల పంట పొలాలు నీరు లేక కళ్లముందే ఎండిపోతున్నాయి. కొండపోచమ్మ సాగర్ నుంచి సంగారెడ్డి, ఆలేరు కాలువలకు నీటిని వదులుతున్నా.. తమ గ్రామాల కాలువలకు మాత్రం నీరు రావడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. అధికారుల చుట్టూ తిరిగినా ఫలితం లేకపోవడంతో, విసిగిపోయిన రైతులు డీసీసీబీ మాజీ డైరెక్టర్ అంజిరెడ్డిని ఆశ్రయించారు.బి

**బిసీన్ లోకి ఎంట్రీ ఇచ్చిన 'ఎర్రవల్లి' బాస్!**

బిరైతుల కష్టాన్ని విన్న అంజిరెడ్డి నేరుగా ఎర్రవల్లి వ్యవసాయ క్షేత్రంలో ఉన్న కేసీఆర్‌ను కలిశారు. ఎండిపోతున్న పంటల ఫోటోలను చూసిన కేసీఆర్, క్షణం కూడా ఆలస్యం చేయకుండా నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులకు ఫోన్ చేశారు. "రైతు కంట కన్నీరు రాకూడదు.. పంటలు ఎండిపోతుంటే

- మిగతా 2వ పేజీలో



# పునర్విభజనతో ప్రజా ఉద్యమం!

### లోక్‌సభ సీట్ల పెంపుతో రాష్ట్రాల మధ్య వివక్ష, అంతరాలు పెరుగుతాయి

### ఈ బిల్లును అడ్డుకోవాల్సి వస్తే నేను కాదు.. ప్రజలే తిరగబడతారు

### ఢిల్లీలో మీడియాతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిట్‌చాట్

న్యూఢిల్లీ: లోక్‌సభ నియోజకవర్గాల పెంపు (పునర్విభుజన)ుతో రాష్ట్రాల మధ్య వివక్ష, అంతరాలు పెరుగుతాయని, ఫలితంగా ప్రజా ఉద్యమాలు తప్పవని సీఎం రేవంత్‌రెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. రైతు చట్టాల్లాగే డీలిమిటేషన్ బిల్లును కూడా వెనక్కి తీసుకోకతప్పదని స్పష్టం చేశారు. నియోజకవర్గాల పునర్విభజన పేరుతో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం దక్షిణాది రాష్ట్రాలకు తీవ్ర ద్రోహం చేస్తోందని అన్నారు. ఈ రాష్ట్రాలను రాజకీయంగా అణగదొక్కే కుట్ర జరుగుతోందని మండిపడ్డారు. ఇది పార్టీల సమస్య కాదని, ప్రాంతాల సమస్య అని చెప్పారు. 'ఇప్పటికే మేము తీవ్రమైన బాధతో ఉన్నాం.. గాయపడి

- మిగతా 2వ పేజీలో



## పోలీస్ శాఖలో 1.40 కోట్ల జీతాలు కుంభకోణం!

కరీంనగర్, ఏప్రిల్ 10 (ప్రజాతీర్పు)

కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయం లో దొంగలు పడ్డారు. ఏకంగా రూ"1.40 కోట్ల జీతం స్కాం జరిగినట్లు ఉన్నంత అధికారులు గుర్తించారు. మరణించిన సిబ్బంది పేర్లతో జీతాలు డ్రా చేస్తూ ప్రభుత్వ ధనాన్ని కాజేస్తున్న భారీ కుంభకో ణాన్ని అధికారులు వెలికితీశారు. సుమారు రూ. 1,40, 18,308/- మేర నిధుల దుర్వినియోగం జరిగినట్లు టాస్క్ ఫోర్స్ ఏసీపీ విచా రణలో తేలింది. గతంలో పే-సెక్షన్‌లో పనిచేసిన ఒక పోలీసు ఉద్యోగి, మరణించిన ముగ్గురు కానిస్టేబుళ్ల ఐఎఫ్, ఎమ్ఐఎస్, ఎంప్లాయీ ఐడీలను దుర్వినియోగం చేసి ఇఫమిస్ పోర్టల్‌లో ఇతరుల పేర్లను చేర్చాడు. ప్రైవేట్ బ్యాంకుల్లో నకిలీ ఖాతాలు తెరిచి, తన

- మిగతా 2వ పేజీలో



## మహిళా భద్రత కోసం 'షీ నేత్ర టీమ్స్'!

### జోన్‌కో బృందం చొప్పున 7 టీమ్‌ల ఏర్పాటు

### కెమెరా డిటెక్టర్లను అందజేసిన సీపీ సజ్జనర్

(సయ్యద్ ముజీబ్ అక్తర్, ప్రజాతీర్పు ప్రతినిధి, రంగారెడ్డి జిల్లా)

మహిళల ఆత్మగౌరవానికి, వ్యక్తిగత గోప్యతకు భంగం కలిగించే రహస్య కెమెరాల గుట్టు రట్టు చేసేందుకు హైదరాబాద్ పోలీసు విభాగం సరికొత్త అస్త్రాన్ని సిద్ధం చేసింది. హోటళ్లు, మాల్స్, హాస్టళ్లు, విద్యా సంస్థలతో పాటు వ్యాపార, వాణిజ్య సముదాయాల్లో నిఘా కెమెరాల ముప్పు నుంచి

- మిగతా 2వ పేజీలో

# బీఆర్ఎస్ దెబ్బ.. కాంగ్రెస్ అబ్బా!

(మొదటి పేజీ తరువాయి)

నేతలు ప్రెస్ మీట్లు పెట్టి ఆరోపణలను కొట్టిపారేస్తున్నా, అది కేవలం వ్యక్తిగత సమర్థనగానే మిగిలిపోతోంది. బీఆర్ఎస్ చేస్తున్న విమర్శలను సమష్టిగా తిప్పికొట్టే కౌంటర్ మెకానిజం కాంగ్రెస్ పార్టీలో లోపించిందనే విమర్శలు వినిపిస్తున్నాయి. మంత్రులు తమ పాలన, శాఖాపరమైన పనుల్లో నిమగ్నమై ఉండటంతో, రాజకీయ దాడులకు సమాధానం ఇచ్చే తీరిక లేకనో లేదా ఉద్దేశపూర్వకంగానే వాటిని విస్మరిస్తున్నారో కానీ, ప్రతిపక్షం మాత్రం తన పనిని పూర్తి చేస్తోంది. రాజకీయాల్లో పర్సెప్షన్ చాలా ముఖ్యం. ఒక ఆరోపణ వచ్చినప్పుడు దానికి వెంటనే ధీటైన సమాధానం రాకపోతే, సామాన్య ప్రజలు ఆ ఆరోపణలో నిజం ఉందేమో అని భావించే ప్రమాదం ఉంటుంది. బీఆర్ఎస్ నేతలు సరిగ్గా ఇదే పాయింట్‌ను వాడుకుంటున్నారు. వారు సంధిస్తున్న ప్రశ్నలకు ప్రభుత్వం నుంచి స్పష్టమైన , అధికారిక వివరణలు రాకపోవడంతో, సోషల్ మీడియాలో బీఆర్ఎస్ కార్యకర్తలు దీన్ని పెద్ద ఎత్తున ప్రచారం చేస్తున్నారు. ప్రభుత్వం గౌరవం గురించి ఆలోచిస్తూ మౌనంగా ఉంటే, అది రాజకీయంగా నష్టదాయకమే అని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. కేవలం విచారణలు జరుపుతామని చెప్పడం కంటే, ప్రతిపక్షం చేసే ప్రశ్నలకు తక్షణమే డాక్యుమెంట్లతో సహా సమాధానం చెప్పగలిగితేనే కాంగ్రెస్ ఈ మైండ్ గేమ్‌లో నెగ్గగలదు. లేదంటే, అబద్ధాన్ని పదేపదే వినిపించడం ద్వారా దాన్ని నిజం చేసే బీఆర్ఎస్ వ్యూహానికి కాంగ్రెస్ బలైపోయే అవకాశం ఉంది.

### పార్టీకి జీవన్‌రెడ్డి బలం

బీఆర్ఎస్‌లోకి సీనియర్ నేత జీవన్‌రెడ్డి చేరడం కూడా గులాబీ పార్టీకి మరింత బలం పెరిగిందనే చెప్పవచ్చు. ఆయన పార్టీ వీడుతున్న సమయంలో చేసిన వ్యాఖ్యలు, సీఎం రేవంత్‌రెడ్డి కంటే మాజీ సీఎం కేసీఆర్ చాలా చేశారని చెప్పడం గులాబీ శ్రేణుల్లో మంచి ఉత్సాహాన్ని నింపింది. పార్టీలో ఆయన పరిస్థితి ఎలా ఉన్నా.. గత ఎన్నికల తర్వాత ఢీలా పడిన బీఆర్ఎస్‌కు ఇదో బూస్టింగ్ అనే చెప్పవచ్చు. గతంలో కేటీఆర్ చెప్పినట్లు కాంగ్రెస్‌లోని వారే వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే అనడానికి జీవన్‌రెడ్డి వ్యాఖ్యలే నిదర్శనమని అంటున్నారు. చాలా మంది కాంగ్రెస్‌లోని వారిలో సైతం జీవన్‌రెడ్డికి ఉన్న అభిప్రాయమే ఉన్నా బయటకు చెప్పడం లేదని, వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే అని అంటున్నారు.

## మామూలుగా లేవు ఎండలు

(మొదటి పేజీ తరువాయి)

వాతావరణశాఖ హెచ్చరించింది. సాధారణం కన్నా 2-3 డిగ్రీలు పెరగవచ్చని పేర్కొంది. తెలంగాణ, రాయలసీమ, తమిళనాడు మీదుగా ఉపరితల ఆవర్తనం కొనసాగుతున్నట్లు తెలిపింది. 10 జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలను జారీ చేసింది. ఈ నెల 14 వరకు ఎక్కువ ఉష్ణోగ్రతలు నమోదవుతాయని పేర్కొంది.

## కేసీఆర్ ఫోన్, పరుగులు పెట్టిన ఆఫీసర్లు

(మొదటి పేజీ తరువాయి)

అధికారులు ఏం చేస్తున్నారు? వెంటనే నీటిని విడుదల చేయండి" అంటూ తనదైన శైలిలో సూచించారు. ఆశ్చర్యకరంగా.. కేసీఆర్ ఫోన్ చేసిన కాసేపటికే అధికార యంత్రాంగంలో చలనం వచ్చింది. అప్పటివరకు సవాలక్ష కారణాలు చెప్పిన అధికారులు, మాజీ సీఎం ఆదేశాలతో వెంటనే అలర్ట్ అయ్యారు. హుటాహుటిన కొండపోచమ్మ సాగర్ నుంచి కాలువలకు నీటిని విడుదల చేశారు. కాలువల్లో నీరు ఉరకలెత్తుతుంటే రైతుల కళ్లలో ఆనందం వెల్లివిరిసింది. ఈ ఘటన ఇప్పుడు తెలంగాణ రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది. అధికారంలో లేకపోయినా కేసీఆర్ ఒక ఫోన్ కాల్‌తో యంత్రాంగాన్ని పరుగులు పెట్టించడంపై సోషల్ మీడియాలో నెటిజన్లు రకరకాలుగా స్పందిస్తున్నారు. "సీఎం సీటులో ఉన్నా లేకున్నా.. కేసీఆర్ క్రేజ్ వేరు" అంటూ ఆయన అభిమానులు పోస్టులు పెడుతున్నారు. ఫామ్ హౌస్ నుంచే పాలనను శాసించగల సత్తా ఆయనకు ఉందని ఈ ఘటనతో మరోసారి స్పష్టమైంది. తమ పంటలను కాపాడిన కేసీఆర్‌కు ఆయా గ్రామాల రైతులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

## పోలీస్ శాఖలో 1.40 కోట్ల జీతాలు కుంభకోణం!

(మొదటి పేజీ తరువాయి)

వ్యక్తిగత మొబైల్ నంబర్ల ను అనుసంధానించడం ద్వారా 2022 నుండి 2026 వరకు ప్రభుత్వ జీతాల సొమ్మును అక్రమంగా పొందినట్లు వెల్లడైంది. అక్రమంగా పొందిన నిధుల తో వ్యక్తిగత రుణాలు తీసుకోవడంతో పాటు నగదును వ్యక్తిగత అవ సరాలకు వినియోగించి నట్లు అధికారులు గుర్తించారు. ఈ ఘటనపై కరీంనగర్ జిల్లా కమిషనర్ గౌష్ ఆలం ఆదేశాల మేర కు బాధ్యుడైన పోలీసు ఉద్యోగిపై కరీంనగర్ ×-టౌన్ పోలీస్ స్టేషన్‌లో క్రిమినల్ కేసులు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు. కరీంనగర్ జిల్లా పోలీస్ కమిషనర్ ఆలం గౌష్, మాట్లాడుతూ..ఈ కుంభ కోణంలో మరెవరికైనా సంబంధాలు ఉన్నాయా? అనే అంశంపై అంతర్గత విచారణ కొనసాగుతోంద ని, పూర్తి స్థాయిలో దర్యాప్తు చేసి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటా మని అయన తెలిపారు.

## కమీషన్ల కోసమే కాళేశ్వరం మరమ్మతులు

హైదరాబాద్, ఏప్రిల్ 10 : కమీషన్ల కోసం కాకుండా చిత్తశు ద్ధితో కాళేశ్వరం ప్రాజెక్టు మరమ్మత్తులకు ప్రభుత్వం ముందుకు రావడాన్ని స్వాగతిస్తున్నామని, కమీషన్ల కోసమే మరమ్మత్తులు చేపడుతున్నట్లుగా తాను భావిస్తున్నానని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు ఫెయిల్ అయిందని చెప్పి 8.5 లక్షల ఎకరాలకు నీరు ఇవ్వకుండా ఎండబెట్టిన కర్కోటక ప్రభుత్వమన్నారు. శుక్రవారం బంజారాహిల్స్ జాగృతి కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ప్రాజెక్టు ప్రయోజనాలు రైతులకు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. సీఎం రేవంత్ రెడ్డి జీహెచ్ఎంసీని అవినీతికి కేరాఫ్‌గా మార్చేశారని ఆగ్రహం వ్యక్తంచేశారు. టెండర్లు లేకుండానే కాంట్రాక్టులు తనవారికే కట్టబెడుతున్నారని ఆరో పించారు. నామినేషన్ పద్ధతిలో రూ. 1148 కోట్ల కాంట్రాక్టులను ఇచ్చారని చెప్పారు. హైడ్రాపేరుతో రియల్ వ్యా పారుల వద్ద వసూ ళ్లు చేస్తున్నారని ఆరోపించారు. ఇందుకు సంబంధించిన ఆధారాలున్నాయన్నారు. బ్లాక్‌మెయిల్ దందా ఆపకుంటే ఈడీకి ఫిర్యాదు చేస్తానని హెచ్చరించారు. మహిళా రిజర్వేషన్లపై బీజేపీ మోసపూరితంగా వ్యవహరిస్తోందని 2011జనాభా లెక్కలను ప్రాతిపదికగా తీసుకోవటం అన్యాయమన్నా రు. డ్రాఫ్ట్ బిల్లును పరిశీలిస్తామని, అవసరమైతే ఢిల్లీకి వెళ్తామన్నారు. ఎంపీ అర్వింద్ తన గురించి పిచ్చి పిచ్చిగా మాట్లాడితే ఊరుకునేది లేదని హెచ్చరించారు. 25న జరగ నున్న పార్టీ ఆవిర్భావసభ ఏర్పాట్ల పర్యవేక్షణకు 21 కమిటీలను వేశామన్నారు. కమి టీలో 30 మంది సభ్యులు, 500మంది వా లంటీర్లు ఉంటారని, ట్రాఫిక్ సమస్యలు లాంటి ఆటంకాలు లేకుండా సమన్వయం చేసుకుంటారని కల్వకుంట్ల కవిత చెప్పారు.

## నిరంతర సమీక్షలతోనే ఆదాయ వృద్ధి

- నిరంతర సమీక్షలతోనే ఆదాయ వృద్ధి
- 3 నెలలుగా 15% చొప్పున పెరిగిన జీఎస్టీ ఆదాయం
- క్యాబినెట్ సబ్ కమిటీ సమావేశంలో భట్టి విక్రమార్క

హైదరాబాద్, ఏప్రిల్ 10 : రాబడులు వచ్చే శాఖలపై నిరంతర సమీక్షలు, పకడ్బందీగా శాఖల నిర్వహణ, కృత్రిమ మేధ వంటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగం.. వంటి చర్యల వల్లే రాష్ట్రంలోని వివిధ శాఖల ఆదాయంలో వృద్ధి కనిపిస్తోందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. ఆర్థిక వనరుల సమీకరణ క్యాబినెట్ సబ్ కమిటీ సమావేశం భట్టి విక్రమార్క అధ్యక్షతన సచివాలయంలో శుక్రవారం జరిగింది. కమిటీ సభ్యులైన మంత్రులు ఉత్తమ్ కుమార్‌రెడ్డి, జూపల్లి కృష్ణారావు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి మాట్లాడుతూ.. ఏఐ వినియోగంతో మైనింగ్, రవాణా శాఖల్లో ఆదాయ వనరులను పెంచుకోగలిగామని అన్నారు. 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థను సాధించడమే లక్ష్యంగా రాబడుల శాఖలు ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలన్నారు. కాగా, హెచ్ఎండీఏ ఆధ్వర్యంలో భూముల విక్రయానికి ప్రపంచ స్థాయిలో ప్రచారం కల్పించాలని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సూచించారు.

# 6 నెలల్లోనే ఉమ్మడి పౌరస్మృతి

(మొదటి పేజీ తరువాయి)

మేనిఫెస్టో 'సంకల్ప పత్ర'ను కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా శుక్రవారం విడుదల చేశారు. సోనార్ బంగ్లా(బంగారు బెంగాల్)కు ఇదొక రోడ్ మ్యాప్ అని ఆయన అభివరి?ణంచారు. అవినీతి, రాజకీయ హింస, చొరబాట్లు, నిరుద్యోగ సమస్యకు ఈ అసెంబ్లీ ఎన్నికలు ఒక రెఫరెండమ్ అని తేల్చిచెప్పారు. రాష్ట్ర సరిహద్దుల్లో భద్రతను పటిష్టం చేస్తామని బీజేపీ మేనిఫెస్టోలో హామీ ఇచ్చారు. ప్రభుత్వ భూముల్లో తిష్టవేసిన ఆక్రమణదారులను, చొరబాటుదార్లను అక్కడి నుంచి వెళ్లగొడతామని పేర్కొన్నారు. ఆయా భూములకు విముక్తి కల్పిస్తామని తెలిపారు. ప్రజా రవాణా సంస్థ వాహనాల్లో మహిళల ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని వెల్లడించారు. పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న యువతకు రూ.15,000 చొప్పున ఆర్థిక సాయాన్ని ప్రకటించారు.అధికార పార్టీ అవినీతి వ్యవహారాలు, ఉపాధ్యాయ నియామకాల్లో కుంభకోణం వల్ల ఉద్యోగాలు కోల్పోయినవారికి ఐదేళ్లపాటు వయసు సడలింపు ఇస్తామని చెప్పారు. ఉద్యోగాలను పారదర్శకంగా, నైపుణ్యాల ఆధారంగా భర్తీ చేస్తామని స్పష్టంచేశారు. అధికారంలోకి వచ్చిన 45 రోజుల్లోనే ఉద్యోగుల కోసం ఏడో వేతన సవరణ సంఘం సిఫార్సులు అమలు చేస్తామని వెల్లడించారు. పీఎం కిసాన్ సమ్మాన్ నిధి కింద రైతులకు ఏటా రూ.9,000 చొప్పున అందజేస్తామని పేర్కొన్నారు.

### చేపలు, గుడ్లపై నిషేధం ఉండదు: అమిత్ షా

బీజేపీ అధికారంలోకి వస్తే బెంగాలీ బిడ్డనే పశ్చిమ బెంగాల్‌కు ముఖ్యమంత్రిని చేస్తామని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా అన్నారు. బీజేపీకి అధికారం అప్పగిస్తే చేపలు, గుడ్లపై నిషేధం విధిస్తారంటూ కొందరు దు్న?రష్పచారం చేస్తున్నారని మండిపడ్డారు. అలాంటి నిషేధం ఉండదని స్పష్టంచేశారు.

### బీజేపీ సంకల్ప పత్రలో కీలకాంశాలు..

బెంగాల్‌లో ఉమ్మడి పౌరస్మృతి అమలు కోసం చట్టం.

అక్రమ వలసలపై కఠిన చర్యలు. పశువుల అక్రమ రవాణాకు అడ్డుకట్ట.

ప్రజలు తమకు నచ్చిన మతాన్ని స్వేచ్ఛగా ఆచరించేలా చట్టం. మహిళలకు ప్రతినెలా రూ.3,000 చొప్పున ఆర్థిక సాయం. వారి సాధికారతకు చేయూత.

పోలీసు శాఖలో ప్రత్యేకంగా మహిళా బెటాలియన్ 'దుర్గా సురక్ష స్క్వాడ్'ఏర్పాటు. అన్ని ప్రభుత్వ ఉద్యోగాల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు.

కోటి మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు. నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు లభించేదాకా నెలకు రూ.3,000 చొప్పున ఆర్థిక సాయం.

ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు కరువు భత్యం కేంద్ర రేట్లకు అనుగుణంగా మార్పు. ఏడో వేతన కమిషన్ సిఫార్సుల అమలు.

15 ఏళ్ల తృణమూల్ కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో చోటుచేసుకున్న అవినీతి, అక్రమాలు, దిగజారిన శాంతి భద్రతలపై శ్వేతపత్రం విడుదల.

కట్ మనీ(చట్టవిరుద్ధమైన కమిషన్లు/లంచాలు) సంస్కృతికి చరమగీతం. సిండికేట్ వ్యవస్థ అంతం.

ఆయుష్మాన్ భారత్ వంటి కేంద్ర ప్రభుత్వ పథకాలు బెంగాల్‌లోనూ అమలు. ఉత్తర బెంగాల్ జిల్లాల్లో ఎయిమ్స్, ఐఐటీ, ఐఐఎం, ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫ్యాషన్ డిజైన్ ఏర్పాటు.

వరి, బంగాళదుంప, మామిడి పండించే రైతులకు ప్రభుత్వం నుంచి ప్రత్యేక ప్రోత్సాహకాలు. పంటలకు గిట్టుబాటు ధరలు.

రాజ్యాంగంలోని ఎనిమిదో షెడ్యూల్‌లోకి కుర్మాలీ, రాజ్‌బన్షీ భాషలు.

అత్యున్నత పారిశ్రామిక హబ్‌గా బెంగాల్ అభివృద్ధి. అతిపెద్ద చేపల ఎగుమతి కేంద్రం ఏర్పాటు.

పాత తేయాకు తోటల పునరుద్ధరణ. డార్జిలింగ్ తేయాకుకు గ్లోబల్ బ్రాండ్ గుర్తింపు లభించేలా చర్యలు. జనపనార పరిశ్రమ ఆధునీకరణ.

# మోదీ పొలిటికల్ గేమ్

(మొదటి పేజీ తరువాయి)

సల్మాన్ ఖుర్షీద్, అంబికా సోనీ, సచిన్ పైలట్, భూపేశ్ బఘేల్ పాల్గొన్నారు.

### అమలు లేని రిజర్వేషన్ ఎందుకు?

'ఏప్రిల్ 16 నుంచి 18వ తేదీ వరకు పార్లమెంట్ సమావేశాలు నిర్వహిస్తున్నారు. కానీ ప్రభుత్వం నుంచి మాకు ఎలాంటి అధికారిక ప్రతిపాదన రాలేదు. ప్రధాని రాసే వ్యాసాలు చదివి కొన్ని విషయాలు తెలుసుకోవాల్సి వస్తోంది. మాకు అందిన సమాచారం ప్రకారం.. ఈ రిజర్వేషన్లను 2029 నుంచి అమలు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. ఇప్పుడు అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్నాయి. కేవలం ఈ ఎన్నికల్లో లబ్ధి కోసమే ఈ బిల్లును తెస్తున్నారు'అని ఖర్గే విమర్శించారు.

### డీలిమిటేషన్ వెనుక కుట్ర...

లోక్‌సభ సీట్లను 543 నుంచి 816కు పెంచాలన్న ప్రతిపాదనపై ఖర్గే తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. మహిళా రిజర్వేషన్ చట్టం అమలుకు సంబంధించి ప్రభుత్వం ముందుకు తెచ్చిన నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియ తీవ్ర విపరిణామాలకు దారితీస్తుందని హెచ్చరించారు. 'డీ లిమిటేషన్ ప్రతిపాదన అత్యంత ప్రమాదకరమైంది. దీనిపై లోతైన చర్చ జరగాలి. బెంగాల్, తమిళనాడు ఎన్నికల్లో ఎంపీలు బిజీగా ఉన్న సమయంలో సమావేశాలు పెట్టడం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమే. ఎన్నికల కోడ్ అమల్లో ఉండగా ఇలాంటి కీలక నిర్ణయాలు తీసుకోవడం నిబంధనల ఉల్లంఘనే. ఎన్నికల కమిషన్ స్వతంత్రంగా వ్యవహరించడం లేదు. అది హోంశాఖ కింద పనిచేసే ఒక విభాగంలా మారిపోయింది. అందుకే ఈ కోడ్ ఉల్లంఘనలను వారు పట్టించుకుంటారని మేం ఆశించడం లేదు'అని ఘాటుగా వ్యాఖ్యానించారు.

### హైదరాబాద్ సీడబ్ల్యూసీలో తీర్మానం చేశాం

మహిళా సాధికారత విషయంలో తమకు ఎవరి సరి?టఫికెట్లు అవసరం లేదని ఖర్గే స్పష్టం చేశారు. 'స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ చొరవతో తెచ్చిన 73, 74 రాజ్యాంగ సవరణల వల్లే నేడు స్థానిక సంస్థల్లో 14.5 లక్షల మంది మహిళలు ప్రతినిధులుగా ఉన్నారు. 2023లోనే ఈ బిల్లుపై మేం హైదరాబాద్ సీడబ్ల్యూసీలో తీర్మానం చేశాం. సోనియా గాంధీ, రాహుల్ గాంధీ అనేకసార్లు ప్రధానికి లేఖలు రాశారు. జనగణన, డీ లిమిటేషన్ పేరుతో కాలయాపన చేయకుండా వెంటనే రిజర్వేషన్లు అమలు చేయాలి'అని డిమాండ్ చేశారు. పశ్చిమ ఆసియా సంక్షోభం వల్ల తలెత్తిన ఆర్థిక ఒత్తిడిపై విపక్షాలతో కలిసి ఉమ్మడి వ్యూహంతో ముందుకు వెళ్తాం'అని ఖర్గే వెల్లడించారు.

### ప్రతిపక్ష నేతలతో ఖర్గే భేటీ

ప్రభుత్వం తలపెట్టిన పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో అనుసరించాల్సిన ఉమ్మడి వ్యూహంపై చర్చించేందుకు ప్రతిపక్ష నేతలతో సమావేశం జరపనున్నట్లు కాంగ్రెస్ శుక్రవారం తెలిపింది. మహిళా రిజర్వేషన్ బిల్లు గురించి కాకుండా నియోజకవర్గాల పునర్వ్యవస్థీకరణ అంశాన్ని ఈ సమావేశాల్లో చర్చించనున్నట్లు ప్రభుత్వం చెబుతోందని కాంగ్రెస్ నేత జైరాం రమేశ్ చెప్పారు. అయితే, ఇందుకు సమాచారాన్ని ప్రభుత్వం ఇంతవరకు ప్రతిపక్షాలకు అందజేయలేదని ఆరోపించారు. ఈ నెల 15వ తేదీన కాంగ్రెస్ చీఫ్ ఖర్గేఅధ్యక్షతన ప్రతిపక్ష పార్టీల నేతలతో సమావేశం జరుగుతుందన్నారు.




# మహిళా భద్రత కోసం షీ నేత్ర టీమ్స్!

(మొదటి పేజీ తరువాయి)

రక్షణ కల్పించేందుకు షీ నేత్ర టీమ్స్‌ను ఏర్పాటు చేసింది. నగర కమిషనరేట్ పరిధిలోని ఏడు జోన్లకు ఒక్కో బృందం చొప్పున మొత్తం ఏడు షీ నేత్ర ప్రత్యేక టీమ్‌లను రంగంలోకి దింపింది. ఈ బృందాలకు అత్యాధునిక కెమెరా డిటెక్టర్ల వినియోగం, తనిఖీల సమయంలో పాటించాల్సిన నిబంధనల ఎస్‌వోపీపై రెండు దశల్లో పూర్తిస్థాయి శిక్షణ ఇచ్చారు. బషీర్‌బాగ్‌లోని పాత కమిషనరేట్ కార్యాలయంలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో హైదరాబాద్ పోలీస్ కమిషనర్ శ్రీ వీసీ సజ్జనర్, ఐపీఎస్ ఈ ప్రత్యేక బృందాలకు కెమెరా డిటెక్టర్ పరికరాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. షాపింగ్ మాల్స్‌లోని ట్రయల్ రూమ్‌లు, ఆస్పత్రులు, హోటళ్లు, హాస్టళ్లలో రహస్యంగా కెమెరాలు అమర్చి మహిళల గోప్యతకు భంగం కలిగించే ఘటనలపై ఉక్కుపాదం మోపుతామన్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని జోడించి ఈ ఏడు బృందాల ద్వారా నగరవ్యాప్తంగా ముమ్మరంగా ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తామని తెలిపారు. తమ ప్రాంగణాల్లోని ప్రైవేటు ప్రదేశాల్లో రహస్య కెమెరాలు లేవని నిర్ధారించుకోవాల్సిన పూర్తి బాధ్యత ఆయా యాజమాన్యాలదేనని స్పష్టం చేశారు. నిబంధనలు అతిక్రమిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించే ప్రసక్తే లేదని, అజాగ్రత్తగా ఉన్నా లేదా కెమెరాలు లభ్యమైనా సంబంధిత యాజమాన్యాలపై అత్యంత కఠినమైన క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. అవసరమైతే ఆయా సంస్థలను, బాధ్యులైన ఉద్యోగులను బ్లాక్ లిస్ట్ చేసేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ప్రతి సంస్థ తప్పనిసరిగా 'కస్టమర్ సేఫ్టీ ఇన్ చార్జ్'ని నియమించుకోవాలని, వీరు షీ టీమ్స్‌కు నోడల్ ఏజెన్సీగా వ్యవహరించాలని సూచించారు. వీరికి పోలీసుల ఆధ్వర్యంలో శిక్షణ ఇస్తామని, కెమెరా డిటెక్టర్లను యాజమాన్యం సమకూర్చుకోవాలని తెలిపారు. నిరంతరం తనిఖీలు చేస్తూ తమ ప్రాంగణం సురక్షితమని ధ్రువీకరించుకోవాల్సిన బాధ్యత వారిపైనే ఉంటుందన్నారు.

# పునర్విభజనతో ప్రజా ఉద్యమం!

(మొదటి పేజీ తరువాయి)

ఉన్నాం.. మమ్మల్ని ఇంకా రెచ్చగొట్టొద్దు' అని హెచ్చరించారు. శుక్రవారం ఢిల్లీలో సీడబ్ల్యూసీ సమావేశానికి హాజరైన అనంతరం.. రాత్రి తన అధికారిక నివాసంలో ఆయన మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. 'నియోజకవర్గాలను ఏ ప్రాతిపదికన, ఎలా పెంచాలి అనే దానిపై కనీస చర్చ లేకుండా ఎందుకింత అర్జెంటుగా? దేశంలో 50 శాతం నియోజకవర్గాల పెంపు జరిగితే ఉత్తరాదికే పూర్తి అడ్వాంటేజ్‌గా మారుతుంది. కేవలం ఉత్తరాది రాష్ట్రాలతోనే కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకునే దుస్థితి వస్తుంది. చిన్న రాష్ట్రాలకు తీవ్ర అన్యాయం జరగడమే కాకుండా ప్రాముఖ్యత కోల్పోతాయి. చిన్న రాష్ట్రాలు మరింత చిన్నగా, పెద్ద రాష్ట్రాలు మరీ పెద్దగా మారిపోతాయి. ఆర్థిక ప్రాతిపదికన, మెరిట్ డిజబిలిటీ విధానంలో అసెంబ్లీ, లోక్‌సభ నియోజకవర్గాల పెంపు ఉండాలి. చిన్న రాష్ట్రాలు, పెద్ద రాష్ట్రాల మధ్య ఇప్పుడున్న గ్యాప్ అలాగే కొనసాగాలి. ప్రస్తుతం కేరళ, యూపీ మధ్య 60 సీట్ల తేడా ఉంది. పునర్విభజన జరిగితే అది ఏకంగా 99కి పెరుగుతుంది. ఇది ముమ్మాటికీ చిన్న రాష్ట్రాలకు ఉరితాడు లాంటిదే. భవిష్యత్తులో ఉత్తరాది సీట్లు పెరిగితే.. ఇప్పుడు కేంద్ర ప్రభుత్వంలో చోటు దక్కించుకున్న బండి సంజయ్, కిషన్‌రెడ్డి లాంటి దక్షిణాది బీజేపీ నేతలకు కనీసం చప్రాసీ పదవి కూడా దొరకదు..' అని సీఎం అన్నారు. 'నియోజకవర్గాల పెంపు అనేది అందమైన ముసుగులో చేస్తున్న మోసం. బీజేపీ పెడుతున్న ఈ మెలికల్లో వారి రాజకీయ స్వార్థం దాగుంది. గతంలో ఇలాగే హడావుడి చేసి రైతు వ్యతిరేక చట్టాలు తీసుకువచ్చారు. రైతుల ఆందోళనతో మళ్లీ వెనక్కి తీసుకున్నారు. ఇప్పుడు ఈ బిల్లుపై సౌత్‌లో రియాక్షన్ వస్తే, బీజేపీ పాలిత చిన్న రాష్ట్రాలు సహా.. ఇతర చిన్న రాష్ట్రాలు వ్యతిరేకిస్తే కేంద్రం ఏం చేస్తుంది? ఈ బిల్లును అడ్డుకోవాల్సి వస్తే నేను కాదు ప్రజలే తిరగబడతారు. మహిళా రిజర్వేషన్లకు కాంగ్రెస్ వ్యతిరేకం కాదు. స్థానిక సంస్థల్లో మహిళా రిజర్వేషన్లను దివంగత ప్రధాని రాజీవ్‌గాంధీ అమలు చేశారు. సోనియాగాంధీ గతంలోనే మహిళా రిజర్వేషన్ బిల్లును పెట్టారు. పార్లమెంట్‌లో మహిళా రిజర్వేషన్ల కోసం సీట్లు పెంచాల్సిన అవసరం ఏముంది? ఇప్పుడున్న 543 లోక్‌సభ స్థానాల్లోనే 181 సీట్లను మహిళలకు కేటాయించి రిజర్వేషన్లు అమలు చేయొచ్చు కదా? కేంద్రం లీకులు ఇస్తున్న ఇతర సవరణలపై ఇండియా కూటమితో చర్చించి నిర్ణయం తీసుకోవాలని సీడబ్ల్యూసీ సమావేశంలో నిర్ణయించాం..' అని రేవంత్ తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో సీనియర్లకు అవమానం జరిగిందని బీఆర్ఎస్ నేత కేటీఆర్ మాట్లాడటం సిగ్గుచేటని రేవంత్‌రెడ్డి విమర్శించారు.

# నేడు శాంతి చర్చలు

- అమెరికా-ఇరాన్.. పాక్ మధ్యవర్తిత్వం
- ఇస్లామాబాద్‌కు చేరుకున్న అమెరికా ఉపాధ్యక్షుడు వాన్స్
- చర్చలకు ఇరాన్ రాకపై సందిగ్ధత
- ఇజ్రాయెల్ కావాలా? చర్చలు కావాలా అమెరికాను ప్రశ్నిస్తున్న ఇరాన్

ఇస్లామాబాద్/ వాషింగ్టన్/ టెహ్రాన్, ఏప్రిల్ 10: పాకిస్థాన్ మధ్యవర్తిత్వంలో శనివారం ఇస్లామాబాద్ వేదికగా అమెరికా, ఇరాన్ మధ్య శాంతి చర్చలు జరుగనున్నాయి. చర్చలకు హాజరయ్యేందుకు అమెరికా తరపున ఆ దేశ ఉపాధ్యక్షుడు జేడీ వా న్స్ ఇస్లామాబాద్ చేరుకున్నారు. కానీ, ఇరాన్ ఈ చర్చలకు హాజరవుతుందా లేదా అనే అంశంపై సందిగ్ధత నెలకొన్నది. లెబనాన్‌పై ఇజ్రాయెల్ బేషరతుగా ఆపాలని, దాడులను అడ్డుకోవడంలో అమెరికా విఫలమైందని ఇరాన్ మండిపడింది. 'మీకు ఇజ్రాయెల్ కావాలా? లేక శాంతి చర్చలు కావా లా?' అంటూ సూటిగా ప్రశ్నించింది. ఒకవైపు శాంతి గురించి మాట్లాడుతూనే.. మరోవైపు ఇజ్రాయెల్ దాడులపై మౌనం వహించడం సరికాదని, ఇది అమెరికా అవలంబిస్తున్న ద్వంద్వ నీతి నిదర్శనమని నిప్పులు చెరిగింది. తాము శాంతి చర్చలకు రావాలంటే అమెరికా తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని హితవు పలికింది. ఇజ్రాయెల్ యుద్ధోన్మాదం వల్ల శాంతి చర్చలకు విఘాతం కలుగుతున్నదని పేర్కొంది. లెబనాన్ కూడా తాత్కాలిక కాల్పుల విరమణ పరిధిలోకి వస్తుందని, అక్కడ దాడులు ఆపితేనే తాము చర్చలకు వస్తామని ఇరాన్ స్పష్టం చేసింది. కాగా, ఇరాన్ తరఫున శాంతిచర్చలకు విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాఘ్చి, పార్లమెంట్ స్పీకర్ ఘాలిబాఫ్ పాక్ హాజరవుతారని అంతర్జాతీయ మీడియాలో కథనాలు ప్రసారం అవుతున్నాయి. అయితే.. దీనిపై అధికారంగా స్పష్టతేమీ లేదు. హోర్ముజ్ జలసంధిపై తమ నియంత్రణ, నౌకల రవాణాకు టోల్ వసూలు సహా 10 డిమాండ్లను నెరవేరిస్తేనే శాంతి చర్చలకు హాజరవుతామని తేల్చిచెప్పింది. మరోవైపు, శాంతి చర్చల కోసం పాకిస్థాన్ ప్రభుత్వం పటిష్ట ఏర్పాట్లు చేసింది. రెండు రోజులపాటు దేశంలో హైఅలెర్ట్ అమలుకానున్నది. ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలకు సర్కార్ సెలవులు ప్రకటించింది. రాజధానిలోని పార్ల మెంట్, ప్రభుత్వ కార్యాలయాలు, ఎంబసీలు, విదేశీ సంస్థల కార్యాలయాలున్న ప్రాంతమైన రెడ్‌జోన్ చుట్టూ కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేసింది. ముఖ్యంగా ఇరాన్ ప్రతినిధి బృందానికి రక్షణగా తన యుద్ధ విమానాలను పాకిస్థాన్ పశ్చిమాసియా వైపు పంపించింది. ఇజ్రాయెల్ నుంచి ఎదురయ్యే ముప్పును దృష్టిలో ఉంచుకుని, ఈ ఆపరేషన్ చేపట్టింది. జేఎఫ్--17 థండర్, ఎఫ్ యుద్ధ విమానాలు ప్రస్తుతం ఇరా న్ పోర్ట్ సిటీ బందర్ అబ్బాస్ గగనతలంలో గస్తీ కాస్తున్నాయి. అమెరికా--ఇరాన్ మధ్య శాంతిచర్చల నేపథ్యంలో అమెరికన్ ఎయిర్‌ఫోర్స్‌కు చెందిన ఒక రవాణా విమానం పాకిస్థాన్‌లోని నూర్‌ఖాన్ బేస్‌కు చేరుకున్న ది. ఇరాన్ విధించిన షరతులతో ఇస్లామాబాద్ చర్చలు జరుగుతాయా లేదా అన్నది ఇప్పుడు ఉత్కంఠగా మారింది. లెబనాన్‌లో ఇజ్రాయెల్ మారణకాండ సృష్టిస్తోందంటూ పాకిస్థాన్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ సోషల్‌మీడియాలో పోస్ట్ పెట్టారు. దీంతో ఈ పోస్ట్ వివాదాస్పదమైంది. శాంతిచర్చలను ఆహ్వానించి మధ్యవర్తిత్వం వహిస్తున్న పాకిస్థాన్ మంత్రే ఇలాంటి పోస్ట్ పెట్టడమేంటనే ప్రశ్నలు ఇజ్రాయెల్ అధికార వర్గాల నుంచి తలెత్తాయి. తర్వాత, కొంతసేపటికే ఖావాజా ఆ పోస్టును సోషల్‌మీడియా నుంచి తొలగించారు. అయినప్ప టికే, జరగాల్సిన నష్టం జరిగిపోయింది. పాకిస్థాన్ చొరవ తీసుకుని శాంతిచర్చలకు ఆహ్వానించిందని, ఆ దేశ గౌరవార్థం తమ బృందం ఇస్లామాబాద్‌కు చేరుకున్నదని అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ స్పష్టం చేశారు. ఇస్లామాబాద్ బయల్దేరే ముందు ఆయన వాషింగ్టన్‌లో మీడియాతో మాట్లాడారు. అమెరికాను తప్పుదోవ పట్టించాలని చూస్తే.. తమ బృందం గట్టిగా సమాధానం ఇస్తుందని స్పష్టం చేశారు. తమ దేశాధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ఇచ్చిన స్పష్టమైన మార్గదర్శకాలతోనే తాము ముందుకు వెళ్తున్నట్లు వెల్లడించారు. ఇరాన్ చిత్తశుద్ధితో శాంతి చర్చలకు వస్తేనే తాము సహకరిస్తామని, తమతో ఆటలాడుకోవాలని చూస్తే మాత్రం సహించబోమని హెచ్చ రించారు.



# చౌక ధరల దుకాణంలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

**(పాషసయ్యద్, ప్రజాతీర్పు వేములవాడ) ఏప్రిల్ 10:**

సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని చౌక ధరల దుకాణంలో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. సిరిసిల్ల పట్టణంలోని రాజీవ్ నగర్ లో ఉన్న చౌక ధరల దుకాణంలో జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేసి.. ఆన్లైన్ లో లబ్దిదారుల వివరాల నమోదు .. సన్న బియ్యం పంపిణీని పరిశీలించారు. ప్రభుత్వం రేషన్ కార్డు లబ్ధిదారులకు ఒకేసారి మూడు నెలల బియ్యం పంపిణీ చేయాలని ఇప్పటికే అన్ని చౌక ధరల దుకాణాలకు అందించింది. ఈ సందర్భంగా పలువురు రేషన్ కార్డుల లబ్ధిదారులతో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. ఇప్పటిదాకా ఎందరు లబ్ధిదారులు సన్న బియ్యం తీసుకువెళ్ళారు? పంపిణీలో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని రేషన్ డీలర్ ను జిల్లా కలెక్టర్ ఆరా తీశారు. పరిశీలనలో సిరిసిల్ల డిప్యూటీ తహసీల్దార్ భాస్కర్ రెడ్డి తదితరులు ఉన్నారు.



# వేములవాడలో హీరో సాయి ధరమ్ తేజ్ సందడి

## స్వాగతం పలికిన రాష్ట్ర మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు కొండ దేవయ్య.

**(పాష సయ్యద్, ప్రజాతీర్పు వేములవాడ) ఏప్రిల్ 10:**

దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ భీమేశ్వర స్వామివారి దర్శనార్థం శుక్రవారం మెగా సినీ హీరో సాయి ధరమ్ తేజ్ విచ్చేశారు. ఈ సందర్భంగా మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిత్యాన్నదాన సత్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొండ దేవయ్య ఘన స్వాగతం పలికి గజమాలతో సత్కరించారు. అనంతరం సాయి ధరమ్ తేజ్‌తో అభిమానులు ఫోటోలు దిగుతూ సందడి చేశారు. ఈ కార్యక్రమంలో కరాటే మాస్టార్ అబ్దుల్ మన్నాన్, మెగాస్టార్ చిరంజీవి అభిమాన సంఘం నాయకులు అరుణ తేజ చారి, పప్పీ తదితరులు పాల్గొన్నారు.



# బాటసారులకు చల్లని త్రాగునీరు అందించడం అభినందనీయం

## ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్.

**( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) ఏప్రిల్ 10.**

జనగణమన మిత్ర బృందం వారి ఆద్వర్యం లో స్వర్గీయ ఉటూరి గంగారాం సరోజన గారి జ్ఞాపకార్థం జగిత్యాల పాత బస్టాండ్ లో ప్రయాణికుల సౌకర్యార్థం వాటర్ కూలర్ ను ప్రారంభించిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్. ప్రయాణికులకు ఉచితంగా చల్లని త్రాగునీరు అందించడం అభినందనీయమని, దీనికి సహకరించిన దాతలు గొప్పవారని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సమీండ్ల వాణి శ్రీనివాస్, ఆర్టీసీ డిఎం కల్పన, నిత్య జనగణమన నిర్వాహకులు గంగాధర్, కౌన్సిలర్లు పిట్ట ధర్మరాజు, కూతురు రాజేష్, క్యాదాసు నవీన్ ,నాయకులు బండారి రాజ్ కుమార్ పాల్గొన్నారు.

# కొండగట్టు అంజన్న ను దర్శించుకున్న నటుడు సాయి ధరమ్ తేజ్

**(కుమారస్వామి ప్రజాతీర్పు జగిత్యాల రూరల్) ఏప్రిల్ 10**



జగిత్యాల జిల్లా మల్యాల మండలంలో కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానాన్ని ప్రముఖ తెలుగు నటుడు సాయిధరమ్ తేజ సందర్శిం చారు. ఆలయానికి విచ్చేసిన ఆయనకు అర్చకులు వేదమంత్ర ఉత్సరణతో ఘన స్వాగతం పలికారు. అనంతరం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనం అనంతరం ఆలయ అర్చకులు సాయిధరమ్ తేజకు వేదోక్త ఆశీర్వచనం అందజేశారు. ఆలయ ఈఓ ఎస్ అంజనారెడ్డి శాలువా కప్పి సత్కరించి, లడ్డు ప్రసాదం అందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సీఐ నీలం రవి, ఆలయ పర్యవేక్షకులు ఉపాధ్యాయ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణ కోసం బాధ్యతగా పనిచేయాలి

- గోల్డెన్ అవర్ పై ప్రజలకు అవగాహన కల్పించాలి
- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**(అనంతుల శ్రీనివాస్, ప్రజాతీర్పు సూర్యాపేట) ఏప్రిల్ 10**



అరైవ్ అలైవ్ అనేది రోడ్డు భద్రత అవగాహన ఉద్యమమని దీనిలో అన్ని శాఖల అధికారులు బాధ్యత తీసుకుని రోడ్డు భద్రత చర్యల్లో భాగస్వామ్యం అవ్వాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అధికారులకు సూచించారు. శుక్రవారం కలెక్టరేట్ వి సి హాల్ నందు జిల్లాలోని ఆర్డీవోలు, తాసిల్దార్లు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, నేషనల్ హైవే అధికారులు, ఆర్ అండ్ బి, రైల్వే అధికారులు, ఇరిగేషన్, ఆర్టీవో, ఎడ్యుకేషన్, డిఎంహెచ్వో, పోలీస్ అధికారులు, జిల్లా అధికారులతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఈనెల 13వ తేదీ నుండి 18 వరకు నిర్వహించనున్న అరైవ్ అలైవ్ రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం సంబంధించి జిల్లా అధికారులతో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ జిల్లా ఎస్పీ కె నరసింహ తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు జరిగి ఏ ఒక్కరూ ప్రాణాలు కోల్పోకుండ ప్రజలకు అవగాహన కల్పించడానికి రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాలలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఇందుకోసం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న కార్యక్రమాలలో జిల్లా యంత్రాంగం బాధ్యతగా తీసుకొని ప్రజలను, విద్యార్థులను,యువత ను చైతన్యవంతం చేయాలని సూచించారు. రహదారుల పైన లోపాలను గుర్తించి సవరించాలని జాతీయ రహదారుల సంస్థ అధికారులను ఆదేశించారు. గ్రామస్థాయిలో రోడ్డు భద్రత కమిటీలు ఏర్పాటు చేసి 13వ తేదీ నుండి పెద్ద ఎత్తున గ్రామాలలో రోడ్డు భద్రత అవగాహన సదస్సులు నిర్వహించాలన్నారు. పాఠశాల కళాశాల విద్యార్థులను భాగస్వామ్యం చేసి రోడ్డు భద్రత, రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించాలని తెలిపారు. గ్రామీణ రోడ్ల పక్కనే ఉన్న నిరూపయోగ బావులను పూడ్చివేయాలని సూచించారు.జిల్లా ఎస్పీ కె.నరసింహ మాట్లాడుతూ 13వ తేదీన అన్ని గ్రామాల్లో రోడ్డు భద్రత గ్రామ సభలు నిర్వహించాలని సూచించారు.రోడ్డు భద్రత రోడ్డు కమిటీలు ఏర్పాటు చేసి గ్రామాల్లో ప్రధాన జంక్షన్ నుండి రోడ్డు భద్రత ర్యాలీ నిర్వహించాలన్నారు. గ్రామఅధికారులు, గ్రామ ప్రజా ప్రతినిధులు రోడ్డు భద్రత పై తీర్మానం చేసి, రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేయాలన్నారు. గ్రామ శివార్లలో హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేసుకోవాలని, స్కూల్ జోన్లో రూల్స్ పాటించాలని, స్కూల్ పిల్లలతో మానవ హారం ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. సోషల్ మీడియా ఈవెంట్స్ నిర్వహించి రోడ్డు భద్రత పట్ల ప్రచారం చేయాలని , హెల్మెట్ లేనిదే కార్యాలయంలోకి ద్విచక్ర వాహనాలు అనుమతించవద్దని, అన్ని కార్యాలయాల వద్ద నో హెల్మెట్ నో ఎంట్రీ అని బోర్డ్ పెట్టాలని సూచించారు. గోల్డెన్ హావర్ గురించి అవగాహన కల్పించి రోడ్డు ప్రమాద ఘటనల్లో క్షతగాత్రులకు సహాయ సహకారాలు అందించి ప్రాణాలు కాపాడాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాల సమయంలో పౌరులు బాధ్యతగా ఉండాలని, ప్రమాద సంఘటనల్లో సహాయ సహకారాలు అందించే వారికి లీగల్ గా ఎలాంటి ఇబ్బందులకు గురి చేయడం జరగదని స్పష్టం చేశారు. ముఖ్యంగా ప్రమాదం పై సమాచారం అందించే డయల్ 100, 112, 108 ల గురించి ప్రజలకు విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, వీటితో పాటు ప్రథమ చికిత్స, గోల్డెన్ హావర్ పై క్షేత్రస్థాయిలో ప్రజలకు తెలియాల్సిన అవసరం ఉందన్నారు. రోడ్డు ప్రమాదాలకు అధిక లోడు తో వాహనాలు కారణమవుతాయని, ఆటోలలో, ట్రాలిలలో ఎక్కువ మందితో ప్రయాణం ప్రమాదకరమని తెలిపారు. అనంతరం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన రోడ్డు భద్రత అవగాహన కరపత్రాలను ఆవిష్కరించారు. తదుపరి కలెక్టర్ వరి ధాన్యం కొనుగోలు, సెన్సెక్స్ పై చర్చించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కె సీతారామారావు, అడిషనల్ డీసీపీ రవీందర్ రెడ్డి, జెడ్పి సి ఇ ఓ శిరీష, డిఎంహెచ్వో వెంకటరమణ, డీఈవో అశోక్, ఆర్టిఓ జయప్రకాశ్ రెడ్డి, సిపిఓ కిషన్, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు



# ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఎలాంటి సమస్యలు వచ్చిన తమ దృష్టికి తీసుకురావాలి

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన- జిల్లా కలెక్టర్ - తేజస్ నంద లాల్ పవార్

**(వై.మధుసూదన్, ప్రజా తీర్పు సూర్యాపేట రూరల్) ఏప్రిల్ 10**

ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఎలాంటి సమస్యలు వచ్చినా తమ దృష్టికి తీసుకురావాలని సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవర్ తెలిపారు.గురువారం సూర్యాపేట రూరల్ మండలం ఎర్కారం గ్రామంలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి తో కలిసి కలెక్టర్ కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. తదుపరి పత్రికా విలేకరులతో మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటివరకు 281 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించామని,వడ్ల మిల్లులను కూడ గుర్తించడం జరిగిందని, కొనుగోలు కేంద్రాలకు వ్యవసాయ శాఖ అంచనాల ప్రకారం 4 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం రావచ్చని, ఈ ధాన్యం కొనుగోలు కేంద్రాలలో బేసిక్ మౌలిక సదుపాయాలైన వేయింగ్ మిషన్లు, మాయిశ్చరైజింగ్ మిషన్లు, త్రాగునీరు, టెంట్లు, వర్షాలు వస్తే అత్యవసరం పరిస్థితులలో టార్పలిన్ పట్టాలు, ట్యాజింగ్ మిషన్లు, సన్న వడ్ల కొనుగోలు కేంద్రాలలో కాలిబర్ స్కేల్స్ ఏర్పాటు చేశామని, 2,3 మండలాలకు కలిపి ఒక ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్ను ఏర్పాటు చేశామని , జిల్లాస్థాయిలో కలెక్టరేట్లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని దీనిని జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ జిల్లాస్థాయిలో ధాన్యం కొనుగోలును పర్యవేక్షిస్తారని అలాగే మండల స్థాయిలో ధాన్యం కొనుగోలు కమిటీని ఏర్పాటు చేశామని వీరు ఆయా మండలాల పరిధిలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను పర్యవేక్షిస్తారని, కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి జాప్యం లేకుండా వెంటనే కాంటాలు వేయాలని సూచించారు. అకాల వర్షాలు వచ్చే అవకాశం ఉన్నందున రైతులను ముందుగానే అప్రమత్తం చేయాలని తెలిపారు. ఆలస్యం లేకుండా 2--3 రోజుల్లో వరి ధాన్యానికి కాంటాలు పూర్తి చేయాలని ఆదేశించారు.రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకోవాలని పిఎసిఎస్ అధికారులను కలెక్టర్ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా సివిల్ సప్లై అధికారులు మోహన్ బాబు, శ్రీధర్, జిల్లా కోపరేటివ్ అధికారి ప్రవీణ్, అధికారులు పిఎసిఎస్ సభ్యులు పాల్గొన్నారు

# ఉద్యోగాల పేరుతో కోట్ల రూపాయలు మోసం.. ముగ్గురు అరెస్ట్

**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 10 (ప్రజాతీర్పు)**



మాదాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో నిరుద్యోగ యువతకు సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలు, శిక్షణ, మంచి జీతాలు ఇప్పిస్తామని నమ్మబలికి కోట్ల రూపాయలు వసూలు చేసి మోసాలకు పాల్పడిన కేసులో ప్రధాన నిందితుడు ఎరుకుల మహేశ్‌తో పాటు షేక్ నజీర్‌బాషా, కురపాటి ఉదయలక్ష్మిని పోలీసులు అరెస్ట్ చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు, నిందితుల వద్ద నుంచి రెడ్‌మీ నోట్ 14 ప్రో మొబైల్ ఫోన్, టీఎస్–07ఏఈ–5246 నంబర్ గల యమహా ఫసినో స్కూటీతో పాటు బ్యాంకు పాస్‌బుక్లు, చెక్‌బుక్లు, విజిటింగ్ కార్డులు, ఐడీ కార్డులు, క్యామెల్–క్యూ సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్‌కు సంబంధించిన రబ్బర్ స్టాంపులు, లెటర్‌హెడ్లు తదితర పత్రాలను స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల వివరాల ప్రకారం, జనగామకు చెందిన మహేశ్ 2019 నుంచి 2024 వరకు పలు సంస్థల్లో పనిచేసిన అనుభవంతో ఉద్యోగార్థులను తప్పుడు హామీలతో ఆకర్షించి డబ్బులు వసూలు చేసే అక్రమ విధానాన్ని గమనించి, అదే తరహాలో 2024 ఆగస్టు 30న కూకట్‌పల్లిలోని మంజీరా ట్రినిటీ కార్పొరేట్ భవనంలో క్యామెల్–క్యూ సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థను ప్రారంభించినట్లు తెలిపారు. అనంతరం మాధాపూర్‌లో మరో రెండు శాఖలు ప్రారంభించి, ఇతర నిందితుల సహకారంతో అభ్యర్థుల నుంచి ఒక్కొక్కరికి రూ.80 వేల నుంచి రూ.1.80 లక్షల వరకు వసూలు చేసి, కొందరి వద్ద రూ.3 లక్షల వరకు కూడా తీసుకున్నట్లు గుర్తించారు. మొత్తంగా సుమారు 452 మంది సంస్థలో చేరగా, వారిలో చాలామంది నుంచి డబ్బులు వసూలు చేసినట్లు, ఇప్పటివరకు దాదాపు రూ.5 కోట్ల వరకు అక్రమంగా సేకరించినట్లు దర్యాప్తులో తేలిందని పోలీసులు వెల్లడించారు. శిక్షణ, ఉద్యోగాలు, జీతాలు ఇస్తామని చెప్పి కొంతకాలం తర్వాత జీతాలు చెల్లించకపోవడంతో పాటు చెల్లించిన డిపాజిట్లు కూడా తిరిగి ఇవ్వకుండా సంస్థ మూసివేసి పరారైనట్లు ఆరోపణలు ఉన్నాయని తెలిపారు. ఈ కేసులో ఏ2 రాంబాబు, ఏ3 షరీఫ్, ఏ5 శ్రీకాంత్‌రెడ్డి, ఏ6 మహిత, ఏ7 ఝాన్సీ, ఏ8 ప్రభాకర్, ఏ10 అబ్దుల్ రహీమ్ పరారీలో ఉన్నారని, వీరిపై మాధాపూర్ పోలీస్ స్టేషన్‌లో మరో రెండు కేసులు, ఏ1పై కేపీహెచ్‌బీ పోలీస్ స్టేషన్‌లో మరో కేసు కూడా ఉన్నట్లు పేర్కొన్నారు. మరింత దర్యాప్తులో ఇంకా బాధితులు బయటపడే అవకాశం ఉందని, మోసం చేసిన మొత్తం కూడా మరింత పెరిగే అవకాశం ఉందని పోలీసులు తెలిపారు. అరెస్టైన నిందితులను న్యాయస్థానంలో హాజరు పరిచి రిమాండ్‌కు తరలించనున్నట్లు వెల్లడించారు. ఏసీపీ చి. శ్రీధర్ పర్యవేక్షణలో ఇన్‌స్పెక్టర్ డి. కృష్ణమోహన్, డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ డి. విజయ్‌నాయక్, ఎస్‌ఐ కె. బాలరాం, ఎస్‌ఐ చ. సంతోష్‌కుమార్ తదితరులు ఈ కేసును ఛేదించినట్లు అధికారులు తెలిపారు.

# లీప్ ఇయర్‌లో జన్మించి, 81 ఏళ్ల వయసులో ప్రధాని అయిన అరుదైన రికార్డ్.. భారతరత్న మొరార్జీ దేశాయ్

**(కవ్వాల సురేందర్, ప్రజాతీర్పు, వేములవాడ) ఏప్రిల్ 10 :**



భారతదేశపు నాలుగవ ప్రధానమంత్రి మొరార్జీ దేశాయ్ 31వ వర్ధంతి సందర్భంగా ప్రాథమిక పాఠశాల న్యూ అర్బన్ కాలనీ వేములవాడలో మొరార్జీ దేశాయ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు విక్కుర్తి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ " భారతదేశం నాలుగవ ప్రధానమంత్రి మరియు కాంగ్రెసేతర ప్రభుత్వానికి నాయకత్వం వహించిన మొదటి ప్రధాని మొరార్జీ దేశాయి అని, అత్యంత వృద్ధాప్యంలో (81 ఏళ్లు) ప్రధాని పదవి చేపట్టిన రికార్డు ఆయనదేనని, గాంధేయవాదిగా క్రమశిక్షణకు మారుపేరుగా నిలిచిన ఆయన, ఉప ప్రధానిగా, ఆర్థిక మంత్రిగా, బొంబాయి ముఖ్యమంత్రిగా సేవలు అందించారని, గుజరాత్ లోని భడేలి గ్రామంలో 1896 ఫిబ్రవరి 29న జన్మించారని, ఈయన 4 ఏళ్లకు ఒకసారి వచ్చే లీప్ సంవత్సరంలో జన్మించడం విశేషమని, 1918 లో డిప్యూటీ కలెక్టర్ గా ఉద్యోగం చేసిన 1930లో దానిని వదిలి మహాత్మా గాంధీ పిలుపు మేరకు స్వాతంత్ర్య ఉద్యమంలో (సత్యాగ్రహం )చేరారని, 1952 లో బొంబాయి రాష్ట్ర ముఖ్యమంత్రిగా, అనంతరం కేంద్ర మంత్రిగా పనిచేశారని, 1975 లో ఎమర్జెన్సీ సమయంలో జైలుకు వెళ్లారని, 1977 ఎన్నికల్లో జనతా పార్టీ తరపున ఘనవిజయం సాధించి కాంగ్రెసేతర ప్రధానిగా బాధ్యతలు చేపట్టారని, ఎమర్జెన్సీ తర్వాత 1977 లో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి, ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించారని, భారత అత్యున్నత పౌర పురస్కారం భారతరత్న మరియు పాకిస్తాన్ అత్యున్నత పురస్కారం 'నిషాన్ - గా - పాకిస్తాన్' రెండింటిని పొందిన ఏకైక భారతీయుడని, చైనా, పాకిస్తాన్ లతో సత్సంబంధాలను పెంపొందించడానికి పొరుగు దేశాలతో స్నేహపూర్వక వాతావరణం కోసం కృషి చేశాడని, అంతర్జాతీయంగా దేశాయ్ తన శాంతి ఉద్యమం ద్వారా కీర్తి సంపాదించాడని, ఏప్రిల్ 10, 1995 న ముంబైలో తన 99వ ఏట మరణించారని, 99 ఏళ్ల సుదీర్ఘ కాలం జీవించిన ప్రధానిగా, 81 ఏళ్ల వయసులో ప్రధాని బాధ్యతలు స్వీకరించిన వ్యక్తిగా రికార్డు సృష్టించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దుర్శేటి లక్ష్మీనారాయణ, దాసరి సుజాత, అంగన్వాడి ఉపాధ్యాయురాలు లిక్కిడి మంజుల మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# మొక్కజొన్న రైతులకు మద్దతుగా ప్రజా ప్రభుత్వం

- కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి..
- రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్..

**( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) ఏప్రిల్ 10.**



రబీ సీజన్ లో రైతులు పండించిన మొక్కజొన్న పంటకు మద్దతు ధర కల్పించాలని ప్రభుత్వం డీసీ ఎంఎస్ ల ద్వారా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తుందని, రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మణ్ కుమార్ పిలుపునిచ్చారు. శుక్రవారం ధర్మపురి వ్యవసాయ మార్కెట్ లో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది రైతులు ధర్మపురి నియోజకవర్గంలో 25% అధికంగా మొక్కజొన్న సాగు చేశారని అన్నారు. ధర్మపురి నియోజకవర్గంలోని ధర్మపురి, వెల్గటూర్, బుగ్గారం, గొల్లపల్లి, పెగడపల్లి మరియు ఎండపల్లి మండలాల్లో సీజన్ లో 4898 ఎకరాల్లో మొక్కజొన్న పంట సాగు చేశారని మంత్రి తెలిపారు. ఆరు మండలాల్లో సుమారుగా 1.46 క్వింటాళ్ల దిగుబడి వస్తుందని వ్యవసాయ అధికారులు అంచనా వేశారని మంత్రి తెలిపారు. రైతులు పెద్ద ఎత్తున పంట సాగు చేసిన నేపథ్యంలో రైతులకు మద్దతు ధర కల్పించాలని ప్రభుత్వం మెక్కజోన్నల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి వివరించారు. రైతులు పండించిన పంటను దళారులు క్వింటాలుకు రూ. 1600 మాత్రమే చెల్లించి కొనుగోలు చేస్తున్నారని మంత్రి వివరించారు. రైతులకు మద్దతు ధర అందించాలని ప్రజా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తుందని మంత్రి తెలిపారు. రైతులు కొనుగోలు కేంద్రాల్లో మొక్కజొన్నలు విక్రయించి క్వింటాలుకు రూ. 2400 మద్దతు ధర పొందాలని మంత్రి కోరారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఏనాడు రైతుల సమస్యలు పట్టించుకోలేదని మంత్రి అన్నారు. ధాన్యం కొనుగోలు లో క్వింటాల్ కు నాలుగు కిలోల కోత విధించారని మంత్రి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం గడిచిన రెండు సంవత్సరాలుగా ఎలాంటి కోత లేకుండా రైతులు పండించిన పూర్తి ధాన్యాన్ని కొనుగోలు చేస్తుందని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ ధర్మపురి మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుముల లావణ్య లక్ష్మణ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సంగనభట్ల దినేష్, ధర్మపురి మున్సిపల్ చైర్మన్ వేముల నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## నేరాల నియంత్రణకు కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రామ్

**(వి,వెంకటేష్,ప్రజాతీర్పు మంచిరాల స్టాప్ రిపోర్టర్) ఏప్రిల్ 10**

నేరాల నియంత్రణకు మంచిర్యాల జిల్లా సీసీసీ నస్పూర్ పోలీసుల అధ్వర్యంలో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రామ్ సోనియా నగర్, శ్యామ్ నగర్ ఏరియా లో నిర్వహణ, మంచిర్యాల ఏసీపీ ప్రకాష్, ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు శుక్రవారం ఆకస్మికంగా శ్యామ్ నగర్ మరియు సోనియా నగర్ ఏరియా లో సీసీసీ నస్పూర్ పోలీస్ సిబ్బంది తో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రామ్ నిర్వహించడం జరిగింది. అందులో భాగంగా ముఖ్య అతిథిగా మంచిర్యాల ఏసీపీ ప్రకాష్,మరియు మంచిర్యాల రూరల్ సర్కిల్ సీఐ జి . రవీందర్, ఇట్టి ప్రోగ్రామ్ కి హాజరుకావడం జరిగింది. ఇందులో భాగముగా. మంచిర్యాల ఏసీపీ ముఖ్యముగా వేసవి లో సెలవులు ఉండటంతో ప్రజలు ఎక్కువగా ఊర్లకు వెళు తుంటారు కావున అట్టి ఇంటికి తాళం వేసి వెళ్ళాలి. ఊరు వెళ్లిన వారు జాగ్రత్తలు పాటిస్తూ వారి. యొక్క విలువైన వస్తువులను ఇండ్లలో ఉంచి వెళ్లకూడదు మరియు ప్రతి ఒక్క డివిజన్ లో సీసీ టీవీ కెమెరాలు అమర్చుకోవాలి అని తెలిపినారు. ఆదే విధముగా రోడ్ ఆక్సిడెంట్స్ పెరుగుతున్న క్రమంలో ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరీస్తూ రోడ్ భద్రత జాగ్రత్తలు పాటించాలి అని తెలిపి హెల్మెట్ ధరించిన వాహనదారుడికి ఆదర్శంగా ప్రతి ఒక్కరికి ఉండాలి. అదే విధముగా అందరూ హెల్మెట్ ధరించాలి అని సూచించారు. ఈ ప్రోగ్రామ్ లో వాహన తనిఖీలు నిర్వహించి సరైయిన పత్రాలు లేని 60 వాహనాలకు, 7 ఆటో లకు ఫైన్స్ విధించడం జరుగుతుంది అని తెలియపరిచినారు.ముఖ్యముగా మైనర్ బాలురకు వాహనాలు ఇవ్వకూడదు అని తెలిపినారు. ఇట్టి ప్రోగ్రామ్ లో మంచిర్యాల ఏసీపీ ఆర్ . ప్రకాష్, మంచిర్యాల రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ జి .రవీందర్, సీసీసీ నస్పూర్ ఎస్ఐ,ఎం . ప్రశాంత్, హాజీపూర్ , శ్రీరాంపూర్ ఉమెన్ పిఎస్, సీ సీ సీ నస్పూర్, సిబ్బంది మరియు సోనియా నగర్, శ్యామ్ నగర్ ప్రజలు పాల్గొన్నారు...

## గ్రామాల అభివృద్ధికి కృషి

ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

**(కుమారస్వామి ప్రజాతీర్పు జగిత్యాల రూరల్) ఏప్రిల్ 10**



జగిత్యాల జిల్లా రాయికల్ గ్రామాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. రాయికల్ మండలం జగన్నాథ్ పూర్ లో రూ.20 లక్షలతో నిర్మించనున్న గ్రామపంచాయతీ భవనానికి, రూ.10 లక్షలతో నిర్మించనున్న మహిళా సంఘ భవనానికి ఎమ్మెల్యే శుక్రవారం భూమి పూజ చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చిరంజీవి డ్శిఈ మిలింద్ సర్పంచ్ పరాచ శంకర్,ఉప సర్పంచ్ మల్లయ్య , ఆత్మ చైర్మెన్ కాటిపెల్లి గంగారెడ్డి ,మండల నాయకులు కోల శ్రీనివాస్ రవీందర్ రావు,ఏనుగు మల్లారెడ్డి, సంధ్యారాణి, సురేందర్ నాయక్,గన్నే రాజిరెడ్డి,శేఖర్ రెడ్డి,తంగేళ్ళ రమేష్,మొకీద్, కొండల్ రెడ్డి,మున్ను,తిరుపతి గౌడ్, ఎ ఈ ప్రసాద్ వార్డు సభ్యులు మండల గ్రామ నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## గోవిందారం విద్యార్థి సాఫ్ట్ బాల్ లో జాతీయస్థాయిలో ఎంపిక

అభినందించిన జిల్లా విద్యాధికారి రాము

**( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) ఏప్రిల్ 10.**

గత మార్చి నెలలో మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు లో జరిగిన రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ సాఫ్ట్ బాల్ పోటీలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గోవిందారం మండల్ భీమారం లో 8వ తరగతి చదువుతున్న సిహెచ్ విగ్నేష్ పాల్గొని ఈనెల 16 నుండి దేశ రాజధాని ఢిల్లీలో జరిగే జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యాడు ఈ సందర్భంగా శుక్రవారం విగ్నేషను జిల్లా విద్యాధికారి రాము అభినందించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎండి అశ్వక్ ఫిజికల్ డైరెక్టర్ ఎం ప్రశాంత్ పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయిని పెల్లి ఆనంద్ రావు యాల్ల అమర్నాథ్ రెడ్డి పి ఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర కార్యదర్శి మిట్ట పెల్లి రాజేందర్ రావు పాల్గొన్నారు.



## జక్కుల వీరయ్య హుజూర్ నగర్ బార్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్‌గా ఘన విజయం

అడ్వకేట్ల ఆధ్వర్యంలో గజమాలతో ఘన సన్మానం

**సూర్యాపేట ఏప్రిల్ 10 (ప్రజాతీర్పు)**

హుజూర్ నగర్ బార్ అసోసియేషన్ కార్యవర్గ ఎన్నికల్లో వైస్ ప్రెసిడెంట్ (ఉపాధ్యక్షులు)గా ఎన్నికైన జక్కుల వీరయ్యని బార్ అసోసియేషన్ సభ్యులు శుక్రవారం ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ హాల్ లో తోటి న్యాయవాదులు ఆయనకు భారీ గజమాల వేసి,శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.

?సన్మానం అనంతరం జక్కుల వీరయ్య గారు మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి అత్యధిక మెజారిటీతో గెలిపించిన న్యాయవాద మిత్రులకు,పేరు పేరునా కృతజ్ఞతలు తెలిపారు.న్యాయవాదుల సంక్షేమానికి,బార్ అసోసియేషన్ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.?అసోసియేషన్ సభ్యుల మధ్య సమన్వయం పెంచేలా ప్రణాళికలు రూపొందిస్తామని ?జూనియర్ న్యాయవాదులకు అండగా ఉంటానని తెలిపారు.?ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ సీనియర్ నాయకులు,తోటి న్యాయవాదులు మరియు పెద్ద సంఖ్యలో సభ్యులు పాల్గొని వీరయ్యకి మిఠాయిలు తినిపించి సంబరాలు జరుపుకున్నారు.కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు కొణతం శ్రీనివాస్ రెడ్డి,నగేష్ రాథోడ్,పల్లి అలెగ్జాండర్,కుక్కడపు సైదులు,గురుమూర్తి,నారాయణ రెడ్డి, విజయదుర్గ, పండ్ల నాగరాజు,ఉదారి యాదగిరి,పిన్నపురెడ్డి వెంకటరెడ్డి,శృతి,పెండెం సాయి,కందుల శంభిరెడ్డి,బ్రహ్మాచారి,చందు తదితర న్యాయవాద మిత్రులు పాల్గొన్నారు.



## సిపిఐ సీనియర్ నాయకుడు గొర్రె జోసఫ్ రాజు మృతి

నివాళులు అర్పించిన సిపిఐ మండల కార్యదర్శి లక్ష్మీనారాయణ

**(వి,వెంకటేష్,ప్రజాతీర్పు మంచిర్యాల స్టాప్ రిపోర్టర్) ఏప్రిల్ 10**

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మండల సీపిఐ పార్టీ సీనియర్ నాయకుడు రిటైర్డ్ పంచాయతీ,కార్యదర్శి,సీనియర్ ఆర్ఎంపీ వైద్యుడు గొర్రె జోసఫ్ రాజు 64 శుక్రవారం తెల్లవారుజామునగుండెపోటుతో మృతి చెందారు. మండలం లోని తాళ్లగురిజాల గ్రామానికి చెందిన జోసఫ్ రాజు సీపీఐ పార్టీ లో క్రియాశీలక కార్యకర్త గా పనిచేశారు. అంతే కాకుండా పంచాయతీ కార్యదర్శి గా పనిచేస్తూ మూడు సంవత్సరాల క్రితం పదవీ విరమణ పొందారు. ఆర్ఎంపీ వైద్యునిగా గత నాలుగు దశాబ్దాలుగా పనిచేస్తూ ప్రజల మన్ననలు పొందారు. మండలంలోని తాళ్ల గురిజాల, రంగపేట, మాల గురిజాల బట్వాన్ పల్లి, లంబడి తండా తదితర గ్రామాల్లో ప్రజలకు వైద్య సేవలందిస్తు ప్రజల్లో చెరగని ముద్ర వేసుకున్నారు.పదవి విరమణ పొందిన తర్వాత ఆర్ఎంపీ వైద్య వృత్తిని కొనసాగిస్తు,పాస్టర్ గా కూడా పనిచేస్తున్నారు. ఆయనకు భార్య ఇద్దరు కొడుకులు ఉన్నారు. ఆయన మరణ వార్త తెలియగానే వివిధ గ్రామాల నుంచి ప్రజలు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి దిగ్బ్రాంతి వ్యక్తం చేశారు విషయం తెలుకున్న మండల సీపీఐ సెక్రటరి బొంతల లక్ష్మీనారాయణ జోసఫ్ రాజు నివాసనికి వచ్చి నివాళు లుఅర్పించారు. ఈ సందర్బంగా జోసఫ్ రాజు భౌతిక కాయంపై ఎర్ర జెండా కప్పి నివాళులర్పించారు. రాజు నమ్మిన సిద్ధాంతాలకు కట్టుబడి చివరి వరకు పనిచేసిన గొప్ప నాయకుడని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో మాలగురిజాల సీపీఐ శాఖ కార్యదర్శి గోమాస గంగారాం, నాయకులు మేరుగు పోశం, జూపాక సురేందర్, మాజీ సర్పంచ్ దూగుట తిరుపతి, కలాలి భూమేశ్వర్, అనుదీప్ భోగె కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## సహజ వ్యవసాయం పై శిక్షణ

**(వి,వెంకటేష్,ప్రజాతీర్పు మంచిర్యాల స్టాప్ రిపోర్టర్) ఏప్రిల్ 10**

జాతీయ సహజ వ్యవసాయ మిషన్ లో భాగశీగా మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మండలం చంద్రవెల్లి గ్రామంలో వ్యవసాయ శాఖ ద్వారా ఎన్ ఎం ఎన్ ఎఫ్ రైతులకు అవగాహనా కార్యక్రమం నిర్వహిచారు చంద్రవెల్లి గ్రామ సర్పంచ్ చిలుముల శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వం సేంద్రియా సాగును, సహజ వ్యవసాయాన్ని ప్రోత్సాహస్తుందని, ఎన్,ఎం,ఎన్,ఎస్,క్రింద చంద్రవెల్లి గ్రామాన్ని ఎంపిక చేసి రైతులకు సహజ వ్యవసాయం పై అవగాహనా, శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తుందని, రైతులందరు పథకాన్ని సద్వినియిగించుకోవాలని సూచించారు. వ్యవసాయా అధికారి సుద్దాల ప్రేమ్ కుమార్ సహజ వ్యవసాయా విధానాలను వివరించారు. ఏడిఏ రాజానరేందర్ సహజ వ్యవసాయం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. సహజ వ్యవసాయం లో తక్కువ ఖర్చు తో నాణ్యమైన పంట పందించవచ్చునని, రాబోవు తరాలకు సారవంతమైన నెలను మనం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ తిరుపతి, క్రిషి సఖి అరుణ, భాగ్య, రైతులు పాల్గొన్నారు.



## ఆత్మహత్య చేసుకున్న యాదవ విద్యార్థి కుటుంబానికి న్యాయం చేయాలి

- విద్యార్థి మృతికి కారణమైన ప్రధానోపాధ్యాయుడిని సస్పెండ్ చేయాలి
- అఖిల భారత యాదవ మహాసభ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు పలుమారు మల్లేష్ యాదవ్

**ఎండపల్లి, ఏప్రిల్ 10 ( ప్రజా తీర్పు):**

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం మైతాపూర్ గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మోహన్ రెడ్డి వేధింపులు, కర్రలతో కొట్టి గాయపరిచిన హింసను భరించలేక ఆత్మహత్య చేసుకుని మృతిచెందిన దుగ్గిళ్ల అక్షయ్ యాదవ్ కుటుంబానికి ప్రభుత్వం తగిన న్యాయం చేయాలని, విద్యార్థి మృతికి కారణమైన ప్రధానోపాధ్యాయుడిని విధులనుండి సస్పెండ్ చేయాలని అఖిల భారత యాదవ మహాసభ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు పలుమారు మల్లేష్ యాదవ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పలుమారు మల్లేష్ యాదవ్ మాట్లాడుతూ ఇది ముమ్మాటికి అగ్రవర్ణ కులాల ఆధిపత్యం మేరకే అక్షయ్ యాదవ్ విద్యార్థి పై హత్య జరిగిందని పేర్కొన్నారు. ఈ విషయంపై ప్రభుత్వం స్పందించి బడుగు, బలహీన వర్గాలకు చెందిన విద్యార్థి అక్షయ్ యాదవ్ కుటుంబానికి తగిన న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బినవేణి ముఖేష్ యాదవ్, ఎలుక భగవాన్ యాదవ్, రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శి ఎలుక రాజు యాదవ్, నాయకులు నక్క లక్ష్మణ్ యాదవ్, గెల్లు శేఖర్ యాదవ్, అల్లే వెంకటేష్ యాదవ్, రాపాక మహేందర్ యాదవ్, మాచర్ల రాజేందర్ యాదవ్, కూస లక్ష్మణ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# భారతీయ వైద్య విధానం ప్రపంచానికి ఆదర్శం

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**(వి,వెంకటేష్,ప్రజాతీర్పు మంచిర్యాల స్టాప్ రిపోర్టర్) ఏప్రిల్ 10**



భారతీయ వైద్య విధానం ప్రపంచానికి ఆదర్శమని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. ప్రపంచ హోమియోపతి దినోత్సవం పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటుచేసిన ఉచిత మెగా ఆయుష్ వైద్య శిబిరానికి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. అనిత, ప్రోగ్రాం అధికారులతో హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రపంచానికి భారతీయ వైద్య విధానం ఆదర్శంగా నిలిచిందని, ఎన్నో రకాల వైద్య పద్ధతుల ద్వారా వ్యాధులను నయం చేసే విధానాలను అవలంబించడం జరుగుతుందని తెలిపారు. భారతీయ వైద్య వ్యవస్థలో హోమియో, ఆయుర్వేదం, యునాని, యోగ వంటి అనేక పద్ధతులలో వ్యాధులను నయం చేసేందుకు అవకాశం ఉందని తెలిపారు. కీళ్ల నొప్పులు, మధుమేహం, రక్త పటు వంటి దీర్ఘకాలిక వ్యాధులను హోమియోపతి, న్యాచురోపతి, యోగ వంటి విధానాల ద్వారా నియంత్రించవచ్చని తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఆయుష్ వైద్యులు అందుబాటులో ఉన్నారని, ప్రజలకు వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. అతి సాధారణ ఖర్చులతో ప్రకృతికి దగ్గరగా యోగ, ఫిజియోథెరపీ ద్వారా అందించే చికిత్సకు మంచి ఫలితాలు లభిస్తున్నాయని తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన ప్రజా పలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ప్రజల ఆరోగ్యం దృష్ట్యా పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందని, గ్రామీణ స్థాయి నుండి పరిశుభ్రతపై ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రజలు పారిశుధ్య నిర్వహణ కార్యక్రమంలో స్వచ్ఛందంగా భాగస్వాములు కావాలని, మన జిల్లాను పరిశుభ్రంగా తీర్చిదిద్దామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు, వైద్యులు, జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 'త్వరలోనే 15 వేల అంగన్వాడీ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్

- అంగన్వాడి టీచర్లకు స్మార్ట్ ఫోన్ల పంపిణీ కార్యక్రమంలో మంత్రి ధనసరి అనసూయ ( సీతక్క )

**భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 10 (ప్రజా తీర్పు )**




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని ఐడీఓసీ కార్యాలయంలో శుక్రవారం పోషణ్ పక్వాడ కార్యక్రమం ప్రారంభోత్సవం, అంగన్‌వాడీ టీచర్లకు స్మార్ట్‌ఫోన్‌ల పంపిణీ కార్యక్రమం శుక్రవారం ఘనంగా నిర్వహించబడింది. రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దానసరి అనసూయ సీతక్క ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, అశ్వరావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ మంత్రికి ఘన స్వాగతం పలికారు. ఆదివాసి సంప్రదాయమైన కొమ్ము నృత్యంతో స్వాగతం పలికిన అనంతరం మంత్రి మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పోషకాహార స్టాళ్లను సందర్శించి, అంగన్‌వాడీ సిబ్బంది తయారు చేసిన ఆహార పదార్థాలు, పిల్లలకు అర్థమయ్యే విధంగా రూపొందించిన విద్యా నమూనాలను పరిశీలించారు. అనంతరం సమావేశ మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి పాల్గొని జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. "బేటీ బచావో" పథకం కింద ఆడపిల్లల తల్లులకు హిమాలయ కిట్లను అందజేశారు. అనంతరం అంగన్‌వాడీ టీచర్లకు స్మార్ట్‌ఫోన్‌ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పోషకాహార కార్యక్రమాలు రాష్ట్రానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని అభినందించారు. అంగన్‌వాడీ కార్యకర్తలు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న స్మార్ట్‌ఫోన్‌ల పంపిణీ ద్వారా సేవల నాణ్యతను మరింత మెరుగుపరచడం ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. పిల్లల బరువు, పోషకాహార వివరాలు, గర్భిణీలు, బాలింతల ఆరోగ్య సమాచారాన్ని డిజిటల్ విధానంలో నమోదు చేయడం ద్వారా పారదర్శకత, వేగం పెరుగుతాయని వివరించారు. స్మార్ట్‌ఫోన్‌ల కొనుగోలు ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా నిర్వహించబడిందని మంత్రి స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం ఓపెన్ టెండర్ విధానంలో కొనుగోలు చేపట్టగా ప్రారంభంలో సుమారు రూ 14,000 వరకు ధరలు వచ్చినప్పటికీ పలు దఫాల టెండర్ ప్రక్రియ అనంతరం ఒక్కో ఫోన్‌ను రూ 11,650కు పొందగలిగామని తెలిపారు. ప్రజల డబ్బు ఆదా చేయడమే ప్రభుత్వ లక్ష్యమని, తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని మంత్రి సూచించారు. గత ప్రభుత్వం ఐదు సంవత్సరాల క్రితం రూ 9,000కు ఫోన్లు కొనుగోలు చేసిన విషయాన్ని ప్రస్తావిస్తూ, ప్రస్తుతం చేపట్టిన పారదర్శక విధానంపై దుష్ప్రచారం జరుగుతోందన్నారు. ప్రభుత్వం వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తోందని, భద్రాద్రి కొత్తగూడెం వంటి జిల్లాల్లో అంగన్‌వాడీలలో బ్రేక్‌ఫాస్ట్ పథకాలను పైలట్ ప్రాజెక్టులుగా అమలు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రాల బలోపేతానికి 12 వేల భవనాలు మంజూరు చేయడం, మినీ కేంద్రాల అప్‌గ్రేడేషన్, రిటైర్మెంట్ బెనిఫిట్స్ అమలు వంటి చర్యలు చేపట్టినట్లు చెప్పారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ కింద ఇప్పటివరకు సుమారు రూ 8 కోట్లు మంజూరు చేసినట్లు వెల్లడించారు. జీవో విడుదలకు ముందే రిటైర్ అయిన వారికి కూడా ఈ ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. అంగన్‌వాడీ సిబ్బంది సంక్షేమంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని, వేతనాల పెంపు అంశాన్ని పరిశీలిస్తున్నామని, త్వరలో సానుకూల నిర్ణయం తీసుకుంటామని మంత్రి తెలిపారు. అదేవిధంగా సుమారు 15 వేల ఖాళీల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్లు వెల్లడించారు. అంగన్‌వాడీ టీచర్లకు కేంద్ర ప్రభుత్వం కేవలం రూ 2,800 మాత్రమే అందిస్తోందని, మిగతా భారాన్ని రాష్ట్ర ప్రభుత్వం భరిస్తోందని తెలిపారు. జీతభత్యాల పెంపు కోసం కేంద్రంపై ఒత్తిడి తీసుకువస్తున్నామని చెప్పారు. హైదరాబాద్‌లో 275 మొబైల్ అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా సేవలు అందిస్తున్నామని తెలిపారు. త్వరలో నిపుణులు, అంగన్‌వాడీ టీచర్లతో కమిటీ ఏర్పాటు చేసి అభివృద్ధి చర్యలపై మేధోమథనం నిర్వహిస్తామని చెప్పారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాను పోషకాహార లోపం లేని జిల్లా, బాల్య వివాహాలు లేని జిల్లాగా తీర్చిదిద్దాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు. అంగన్‌వాడీ టీచర్లు పిల్లలను తమ సొంత పిల్లలుగా భావించి సేవలు అందించాలని సూచించారు. అనంతరం మంత్రి చేతుల మీదుగా అంగన్‌వాడీ టీచర్లకు స్మార్ట్‌ఫోన్‌ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు, కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ సిరిపురపు లలిత కుమారి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జడ్పీ సీఈఓ నాగలక్ష్మి, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి స్వర్ణలత, జిల్లా అధికారులు, అంగన్‌వాడీ టీచర్లు, సిబ్బంది మరియు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



## క్యాంటీన్‌లో మిల్లెట్స్ వంటకాలు అందుబాటులోకి తేవాలి - జిల్లా కలెక్టర్ అంకిత్

**భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 10 (ప్రజా తీర్పు)**

ఐడీఓసీ కార్యాలయంలో నిర్వహిస్తున్న ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్‌ను శుక్రవారం జిల్లా కలెక్టర్ అంకిత్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా క్యాంటీన్‌లో అందుబాటులో ఉన్న ఆహార పదార్థాలను స్వయంగా పరిశీలించారు. క్యాంటీన్ ద్వారా తయారవుతున్న ఆహార పదార్థాల వివరాలను నిర్వహణ సిబ్బందిని అడిగి తెలుసుకున్న కలెక్టర్, కార్యాలయాలకు విచ్చేసే ఉద్యోగులు, ప్రజలకు నాణ్యమైన, శుభ్రమైన ఆహారం అందించాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యంగా సిరిధాన్యాలు (మిల్లెట్స్)తో తయారుచేసిన ఇడ్లీ, దోశ వంటి ఆరోగ్యకరమైన వంటకాలను క్యాంటీన్‌లో అందుబాటులోకి తేవాలని సూచించారు. క్యాంటీన్ నిర్వహణ విధానంపై వివరాలు సేకరించి, ఎన్ని సంవత్సరాలుగా నిర్వహిస్తున్నారో తెలుసుకున్నారు. క్యాంటీన్‌లో నాణ్యమైన, తాజా ఆహార పదార్థాలనే విక్రయించాలని, శుభ్రత ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని నిర్వాహకులకు ఆదేశించారు. ఈ సందర్భంగా పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ పర్యటన సందర్భంగా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను కలెక్టర్ సందర్శించారు. మహిళా సంఘాల ద్వారా తయారుచేసిన వివిధ ఆహార పదార్థాలను రుచి చూసి, మహిళల స్వయం ఉపాధి అభివృద్ధికి ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిని స్వర్ణలత లెనినా సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రతి గడపకు నీళ్లు అందించడమే మా లక్ష్యం కోతిసంపత్ రెడ్డి

### మున్సిపల్ ఫ్లోర్ లీడర్ 25 వార్డు కౌన్సిలర్ కోతిసంపత్ రెడ్డి

**సూర్యాపేట ఏప్రిల్ 10 (ప్రజాతీర్పు)**

మిషన్ భగీరథ పథకం ప్రారంభించిన రోజు నుండి ఈ రోజు వరకు కూడా నీళ్లు రాని గడపలకు నీళ్లు వచ్చే విధంగా చూడటానికి గడపగడపకు నీళ్లు రావాలనే సదుద్దేశంతో మహత్తర ప్రయత్నం కార్యరూపం దాల్చే విధంగా కృషి చేస్తున్నామని 25 వ వార్డు కౌన్సిలర్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కోతి సంపత్ రెడ్డి అన్నారు. మూడో వార్డు కౌన్సిలర్డ 25 వార్డు కోఆర్డినేటర్ సులువ నాగలక్ష్మి చంద్రశేఖర్ తో కలసి శుక్రవారం రోజున 25వ సీతారాం నగర్ లో జరుగుతున్న మిషన్ భగీరథ లీకేజ్ పనులను దగ్గర నుండి పర్యవేక్షించారు. అనంతరం వారు మాట్లాడుతూ హుజూర్ నగర్ పట్టణంలో మిషన్ భగీరథ పథకం ఏర్పాటు చేసిన దగ్గర నుండి సీతారామ నగర్ లో 25వార్డ్ లో దాదాపు 70 శాతం ఇళ్లకు నీళ్లు రాకపోవడం వలన ప్రతి సంవత్సరం వేసవిలో నీళ్ల కొరత ఏర్పడి ప్రజలు ఇబ్బందులు గురవుతున్న విషయాన్ని ముందే గ్రహించి,రాబోయే రోజుల్లో వేసవి సందర్భంగా మంచి నీళ్ల కొరత రావద్దు అనే ఉద్దేశ్యం తో మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ సహకారంతో మిషన్ భగీరథ కు సంబంధించిన పైప్ లీకేజీలను గత వారం రోజులు గా గడపగడపకు రిపేర్ చెపించడం జరుగుతుందనీ,ఈ ప్రయత్నంతో 25వ వార్డు సీతారాంనగర్ తో పాటు హుజుర్ నగర్ లో ప్రతి గడపకు నీళ్లు వచ్చే విధంగా చూడాలనేదే తమ లక్ష్యమని,దాని కోసం హుజుర్ నగర్ లో అన్ని వార్డ్ లలో ట్రాక్టర్ బ్రేకర్ ద్వారా నీళ్లు రానీ గడపల దగ్గర గుంటలు తీసి రిపేర్ చేయించడం జరుగుతుందని,అన్ని వార్డ్ లలో ప్రతి ఇంటికి నీళ్లు వచ్చే విధంగా చుస్తామని,ప్రజల మౌలిక సదుపాయాలైన నీళు ,,డ్రైనేజ్,సీసీ రోడ్లు,విద్యుత్ విషయంలో ప్రత్యేక చొరవ తీసుకుంటున్నామని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు యాల్లావుల వీరయ్య,రజాక్ బాబా,ఓర్స్ వెంకన్న,తోట ఉపేందర్,మామిడి మరియన్న,పిల్లి శివ,దగ్గుపాటి రమేష్,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ సత్యసాయి బాబా శతజయంతి వేడుకలు

- మూడు రోజుల పాటు దేవతామూర్తుల కళ్యాణ మహోత్సవాలు

**జమ్మికుంట ఏప్రిల్ 10 (ప్రజాతీర్పు)**



భగవాన్ శ్రీ సత్యసాయి బాబా వారి శతజయంతి మహోత్సవాలను పురస్కరించుకొని స్థానిక సత్యసాయి మందిరంలో విశేష కార్యక్రమాలను ఏర్పాటు చేసినట్లు సమితి కన్వీనర్ గన్ను సతీష్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీ సనాతన భాగవత భక్త సమాజం ఆధ్వర్యంలో 395వ దేవతామూర్తుల కళ్యాణ మహోత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు.ఈ నెల 12, 13, 14 (ఆది, సోమ, మంగళవారాల్లో) మూడు రోజుల పాటు ఈ వేడుకలు కొనసాగుతాయి. రోజువారీ కార్యక్రమాల మొదటి రోజు ఆదివారం శ్రీ సీతారామస్వామి వారి కళ్యాణ మహోత్సవం, రెండవ రోజు సోమవారం పార్వతీ పరమేశ్వరుల కళ్యాణం,మూడవ రోజు మంగళవారం శ్రీ హనుమత్ సువర్చల కళ్యాణం.ప్రతిరోజూ నిర్ణీత సమయానికి దేవతామూర్తుల కళ్యాణాలు నిర్వహించబడతాయి. అనంతరం భక్తులందరికీ అన్న ప్రసాద వితరణ ఉంటుంది. ఆధ్యాత్మిక ప్రవచనాలు, పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ప్రతిరోజూ రాత్రి మహా మంగళహారతి, ఆశీర్వచనం తీర్థప్రసాద వినియోగం ఉంటుంది. "శ్రీ సత్యసాయి బాబా వారి శతజయంతి సందర్భంగా నిర్వహిస్తున్న ఈ 395వ కళ్యాణ మహోత్సవాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని, ఆ స్వామివారి కృపాకటాక్షాలకు పాత్రులు కావాలి." అని కన్వీనర్ సతీష్ కుమార్ కోరారు.



## పది, ఇంటర్ (ఓపెన్) పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

### అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ)

**భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 10 (ప్రజా తీర్పు )**

జిల్లాలో ఈ నెల 20వ తారీకు నుండి జరగనున్న ఓపెన్ పది, ఇంటర్ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అడిషనల్ కలెక్టర్ శ్రీ డి. వేణుగోపాల్ గారు అధికారులను ఆదేశించారు. ఈ రోజు తన ఛాంబర్ లో వివిధ శాఖల అధికారులతో ఆయన సమావేశం నిర్వహించారు. జిల్లాలో పదవ తరగతికి 5 సెంటర్లు ఇంటర్ కు 5 సెంటర్లు ఏర్పాటు చేశారు. పదవ తరగతి 1045 మంది విద్యార్థులు, ఇంటర్ కు 1196 మంది విద్యార్థులు హాజరు కానున్నారు. ఈ పరీక్షలు ఉదయం 9.00 గం॥ నుండి 12.00 గం॥ల వరకు, మధ్యాహ్నం 2.30 గం॥ నుండి 5.30 గం॥ల వరకు రెండు పూటలు జరగనున్నాయి. సెంటర్లో తాగునీరు, ఫ్యాన్లు, టాయిలెట్స్, ఫర్నిచర్, సెంటర్ శుభ్రత ఏర్పాట్లు చేయాలన్నారు. విద్యార్థులు ముందు రోజు తన సెంటర్ గుర్తించు కోవాలని, పరీక్ష రోజు ఒక గంట ముందు పరీక్షా కేంద్రానికి చేరుకోవాలి. విద్యార్థి హాల్ టిక్కెట్స్ ను http://www.telanganaopenschool.org లేక మీ సేవ వాట్సాప్ యాప్ ద్వారా (మొబైల్ నెంబర్ . 8096958096) పొందవచ్చును. విద్యార్థి పరీక్షకు హాల్ టికెట్, ఒరిజినల్ ఆధార్ కార్డులతో హాజరు కావలెను. పరీక్ష కేంద్రంలోకి ఎలక్ట్రానిక్ గాడ్జెట్లు సెల్ ఫోన్లు అనుమతి లేదు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ నుండి జిల్లా విద్యాశాఖాధికారి శ్రీమతి బి. నాగలక్ష్మి అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీ యస్. శంభుప్రసాద్, వైద్య, పోలీస్, విద్యుత్, పంచాయతీరాజ్, మున్సిపల్ కార్పొరేషన్, ఇంటర్మీడియట్, ఆర్టీసీ శాఖల అధికారులు పాల్గొన్నారు. అదనపు సమాచారం కోసం అసిస్టెంట్ . కమీషనర్ శ్రీ యస్. మాధవరావు మొబైల్ నెంబర్ 8919279238 ని సంప్రదించాలని తెలిపారు .

## పోటు రంగారావుపై అక్రమ 'ఉపా' కేసును ఎత్తివేయాలి

### సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ డిమాండ్

**భద్రాద్రి కొత్తగూడెం రూరల్, ఏప్రిల్10 (ప్రజా తీర్పు )**



సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ పోటు రంగారావుపై జాతీయ దర్యాప్తు సంస్థ కుట్రపూరితంగా నమోదు చేసిన 'ఉపా' కేసును తక్షణమే ఎత్తివేయాలని ఆ పార్టీ అశ్వారావుపేట మండల కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు శుక్రవారం అశ్వారావుపేటలో పార్టీ డివిజన్ కార్యదర్శి గోకినపల్లి ప్రభాకర్, మండల కార్యదర్శి వాసం బుచ్చిరాజు సంయుక్త ప్రకటన విడుదల చేశారు.

**ప్రజా గొంతుకను నొక్కే ప్రయత్నం**

?ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తన నిరంకుశ పోకడలతో ప్రజాస్వామ్యవాదుల గొంతు నొక్కే ప్రయత్నం చేస్తోందని మండిపడ్డారు. గత 50 ఏళ్లుగా పోటు రంగారావు భూమి, భుక్తి, విముక్తి లక్ష్యంగా రాజ్యాంగబద్ధంగా, బహిరంగంగా ప్రజా ఉద్యమాలు నడుపుతున్నారని వారు గుర్తు చేశారు. ప్రజల పక్షాన నిలబడి హక్కుల కోసం పోరాడుతున్న నాయకుడిపై అక్రమ కేసులు బనాయించడం అప్రజాస్వామికమని, రాజ్యాంగ పరిధిలో ఉంటూ ప్రభుత్వాల వైఫల్యాలను ప్రశ్నించడం నేరం ఎలా అవుతుంది?" అని వారు నిలదీశారు.

**విచారణ నోటీసులపై ఆగ్రహం**

ఉపా చట్టం కింద కేసు నమోదు చేసిన ఎన్ఐఏ, ఈ నెల 22వ తేదీన విచారణకు హాజరుకావాలని నోటీసులు జారీ చేయడంపై నేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న మతోన్మాద, ఫాసిస్టు విధానాలను ప్రశ్నించే వారిని అర్బన్ నక్సలైట్లుగా ముద్రవేసి, ఉక్కుపాదంతో అణచివేయాలని చూడటం సరైన పద్ధతి కాదని హితవు పలికారు.

**ప్రజాస్వామ్యవాదులకు పిలుపు**

?కేంద్ర దర్యాప్తు సంస్థలను అడ్డు పెట్టుకుని సాగిస్తున్న ఈ అప్రజాస్వామిక చర్యలను ప్రజలు, మేధావులు, ప్రజాస్వామికవాదులు ముక్తకంఠంతో ఖండించాలని వారు విజ్ఞప్తి చేశారు. తక్షణమే పోటు రంగారావుపై పెట్టిన అక్రమ కేసులను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

## సనాతన ధర్మ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

- శ్రీశ్రీశ్రీ ఆత్మ రామ్ సురేష్ మహారాజ్
- ఘనంగా శ్రీయజ్ఞ వరాహస్వామి హిందూ సమ్మేళనం

**(వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో చీఫ్ కరీంనగర్) ఏప్రిల్ 10**



స్థానిక హౌసింగ్ బోర్డ్ కాలనీ, గాయత్రినగర్ బస్తిల హిందూ సమ్మేళనం శుక్రవారం ఘనంగా జరిగింది. శ్రీ యజ్ఞ వరాహస్వామి హిందూ సమ్మేళనం పేరిట నిర్వహించిన ఈ సమ్మేళనానికి ముఖ్య అతిథులు, వక్తలుగా సిఏ చోళ్ళేటిరమేష్ (అధ్యక్షులు), అన్నదానం సుబ్రహ్మణ్యం , శ్రీశ్రీశ్రీ ఆత్మరాం సురేష్ మహారాజ్ , డాక్టర్ నీలిమ, జిల్లా సంఘ్ చాలక్ నిరంజనచారి హాజరై మాట్లాడారు. సమాజంలో కులాల పేరుతో విభజన పెరుగుతున్న నేపథ్యంలో హిందువులు ఐక్యంగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు. సనాతన ధర్మ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. దేశభక్తి, జాతీయభావం పెంపొందించుకోవాలని సూచించారు. విదేశీ ప్రభావాలను ఎదుర్కొనేందుకు సమాజంలో ఐక్యత అత్యంత అవసరమని , ఆదిశగా హిందువులంతా ఐక్యమత్యంతో ఉండాలన్నారు. హిందూ సమాజంలో ఐక్యతను బలోపేతం చేయడమే లక్ష్యంగా హిందూ సమ్మేళనాన్ని నిర్వహించడం అభినందనీయశీ అన్నారు. ఈ సమ్మేళనంలో హౌసింగ్ బోర్డ్, గాయత్రి నగర్ ప్రజలు, విద్యార్థులు 720 మంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# దళిత క్రైస్తవులకు ఎస్సి హోదా తీర్పు రాజ్యాంగ విరుద్ధం

- సామాజిక వేత్త,ఉద్యమ నేత డా.పద్మ శ్రీ మంద కృష్ణ మాదిగ ను విమర్శిస్తే సహించేది లేదు
- రిజర్వేషన్ రద్దు అన్నప్పుడు కులం కూడా రద్దుచేయ్యాలి
- సుప్రీమ్ కోర్టు ఇచ్చిన తీర్పు రాజ్యాంగ విరుద్ధం త్వరలో రిట్ పిటిషన్ వేస్తాము
- తెలంగాణ రాష్ట్ర క్రిస్టియన్ మైనారిటీ వెల్ఫేర్ అసోసియేషన్ బిషప్ దుర్గం ప్రభాకర్




**సూర్యాపేట ఏప్రిల్ 10 (ప్రజాతీర్పు)**

బిషప్ దుర్గం ప్రభాకర్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమంలో దళిత క్రైస్తవులకు ఎస్సి హోదా తీర్పు రాజ్యాంగ విరుద్ధం దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామనీ, సామాజిక వేత్త,ఉద్యమ నేత డా.పద్మ శ్రీ మంద కృష్ణ మాదిగ ను విమర్శిస్తే ఎవ్వరినైనా సహించేది లేదనీ అన్నారు.ఈ సందర్భంగా సూర్యాపేట జిల్లా శాంతినగర్ ప్రెస్ మీట్ లో మాట్లాడుతూ మత,భాషా మైనారిటీలలోని సామాజికంగా,ఆర్థికంగా వెనుకబడిన వర్గాల కోసం రిజర్వేషన్లతో సహా సంక్షేమ చర్యలను సిఫార్సు చేయడానికి భారత ప్రభుత్వం రంగనాథ్ మిశ్రా జాతీయ కమిషన్ (2004)ను ఏర్పాటు చేసిందనీ మాజీ సీజేఐ రంగనాథ్ మిశ్రా అధ్యక్షతన, ఇది 2007లో తన నివేదికనుసమర్పించిందనీ ప్రభుత్వ ఉద్యోగాలలో మరియు ఉన్నత విద్యాసంస్థలలో ముస్లింలకు 10 శాతం,ఇతర మైనారిటీలకు 5 శాతం కోటాను ప్రతిపాదించారునీ మతం మారిన వారికి ఎస్సీ హోదా:ఇస్లాం లేదా క్రైస్తవ మతంలోకి మారిన దళితులను షెడ్యూల్డ్ కులాల (ఎస్సీ) కోటా కింద రిజర్వేషన్ ప్రయోజనాలను హోదాను మతపరంగా తటస్థంగా మార్చాలని సిఫార్సు చేయబడిందనీ దళిత క్రైస్తవులు,ముస్లింలు గణనీయమైన వివక్షను ఎదుర్కొంటున్నారని ఆ నివేదికలోని నిర్ధారణలు నొక్కిచెప్పాయనీ,మునుపు కేంద్ర సామాజిక న్యాయ మంత్రిత్వ శాఖ అక్టోబర్ 2022లో ఏర్పాటు చేసిన జస్టిస్ కేజీ బాలకృష్ణన్ విచారణ కమిషన్,సిక్కు మతం బౌద్ధం కాకుండా ఇతరమతాలకు(ఉదాహరణకు,క్రైస్తవం,ఇస్లాం) మారిన దళితులకు షెడ్యూల్డ్ కుల (ఎస్సీ)హోదాను విస్తరించే అవకాశాన్ని పరిశీలిస్తోందనీ మాజీ సీజేఐ కేజీ బాలకృష్ణన్ నేతృత్వంలోని ఈ ముగ్గురుభారత మాజీ ప్రధాన న్యాయమూర్తి కేజీ బాలకృష్ణన్ నేతృత్వంలో ముగ్గురు సభ్యులుగా డాక్టర్ రవీందర్ కుమార్ జైన్ (పదవీ విరమణ పొందిన ఐఏఎస్ అధికారి) మరియు ప్రొఫెసర్ (డా)సుష్మా యాదవ్ (యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ సభ్యురాలు) మత మార్పిడి వల్ల తలెత్తే సామాజిక,ఆర్థిక,సాంప్రదాయ మార్పులను మరియు ఇప్పటికే ఉన్న ఎస్సీ సమూహాలపై దాని ప్రభావాన్ని అధ్యయనం చేసిందని దాన్ని కేంద్ర ప్రభుత్వం కావాలనే ప్రక్కన పెట్టింది అన్నారు సామాజిక వివక్ష వంచన అనుభవాల ఆధారంగా,ప్రస్తుతం ఎస్సీ హోదా నుండి మినహాయించబడిన దళిత క్రైస్తవులు మరియు ముస్లింలను చేర్చాలా వద్దా అని నిర్ధారించడం కావాలనే ఆలస్యం చేస్తున్నారని నివేదికను సమర్పించడానికి కమిషన్‌కు మొదట రెండు సంవత్సరాల గడువు ఇవ్వబడిందనీ అక్టోబర్ 2024 నాటికి,ఈ ప్యానెల్‌కు పొడిగింపు ఇచ్చిన కావాలనే వేదిస్తున్నారని,1950 నాటి రాష్ట్రపతి ఉత్తర్వు, ఎస్సీ హోదాను హిందూ,సిక్కు బౌద్ధ మతమార్పిడులకు మాత్రమే పరిమితం చేయడం,దళిత క్రైస్తవులకు అన్యాయం చేస్తున్నారని భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 14 సమానత్వ హక్కుకు హామీ ఇస్తుంది, భారతదేశంలో చట్టం ముందు సమానత్వాన్ని లేదా చట్టాల సమాన రక్షణను ఏ వ్యక్తికీ రాజ్యం నిరాకరించకూడదని ఇది నిర్ధారిస్తుంది. ఇది వివక్షను నిషేధిస్తుంది అలాగే ఏకపక్ష ప్రభుత్వ చర్యల నుండి రక్షణ కల్పిస్తుంది కానీ దళిత క్రైస్తవులను అణచివేస్తూ,అర్థకంగా దెబ్బతిస్తూన్నారని,ఆర్టికల్ 14 భారతదేశంలో చట్టబద్ధ పాలనకు ఒక మూలస్తంభం ఇది నిర్దిష్టంగా ఉండాలి కానీ ఏకపక్షంగా ఉండకూడదని నిర్ధారిస్తుంది కావున ఈ తీర్పు ను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం గతంలో చట్టపరమైన ప్రామాణికత కలిగి ఇదే సుప్రీమ్ కోర్టు ఈ.పి. రాయప్ప వర్సెస్ స్టేట్ ఆఫ్ తమిళనాడు (1974) కేసులో సమానత్వం మరియు నిరంకుశత్వం విరోధులనే సిద్ధాంతాన్ని సుప్రీం కోర్టు సుస్థిరం చేసింది,తద్వారా అన్యాయమైన కార్యనిర్వాహక చర్యలకు వ్యతిరేకంగా ఆర్టికల్ 14ను ఒక రక్షణగా నిలిపిందనీ ఇప్పుడు కూడా సుప్రీమ్ కోర్టు తీర్పును వెనక్కి తీసుకునే వరకు పోరాటం చేస్తామని, రిట్ పిటిషన్ కూడా వేస్తామని అన్నారు ముఖ్యం గా రెడ్డి, ఖమ్మ, కాపు, వెలమ,బి.సి అన్నీ ఉపకులాలు క్రైస్తవ మతం మారితే అదే కులం అనుసరిస్తున్నారు. ఆలాగే దళిత క్రైస్తవులకు కూడా వర్తింప చేయాలనీ డిమాడ్ చేశారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాస్టర్ రాజు ఉటుకూరి,రెవ. పంది మార్క్,రెవ. ఏర్పుల క్రిస్టోఫర్,పాస్టర్ కొండేటి లాజర్, పాస్టర్ ప్రేమ్ సాగర్,కత్తుల సుధాకర్,రెవ. సి. హెచ్. కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# "అన్నా.. నన్ను దేవుడే పంపిండు మీతో కలిసి పని చేయమని.."

### కేసీఆర్ గారిని కలిసిన సందర్భంగా.. మాజీ మంత్రి జీవన్ రెడ్డి భావోద్వేగం.

**( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) ఏప్రిల్ 10.**



ఎర్రవెల్లి నివాసానికి చేరు కున్న మాజీ మంత్రి జీవన్ రెడ్డి కి ఘన స్వాగతం పలికిన పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రులు, పార్టీ ముఖ్య నేతలు బిఆర్ఎస్ అధినేత కే.చంద్రశేఖర్ రావు తో ఎర్రవెల్లి నివాసంలో,మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి..శు క్రవారం నాడు మర్యాదపూర్వక భేటీ అయ్యారు. నివాసానికి చురుకున్న జీవన్ రెడ్డికి, పుష్పగుచ్ఛాలందించి బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సాదరంగా ఆహ్వా నించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రులు, కొప్పుల ఈశ్వర్, గంగుల కమలాకర్, వేముల ప్రశాంత్ రెడ్డి, ఎమ్మెల్సీ ఎల్ రమణ, ఎమ్మెల్యే డా. కె.సంజయ్, మాజీ ఎంపీ జోగినపల్లి సంతోష్ కుమార్, మాజీ ఎమ్మెల్యే కె. విద్యాసాగర్ రావు, పార్టీ నేతలు గ్యాదరి బాలమల్లు, మారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, రాగిడి లక్ష్మారెడ్డి తదితరులున్నారు. జీవన్ రెడ్డి గారితోపాటు వచ్చిన వారిలో, వారి కుమారులు, జగిత్యాల మాజీ జడ్పీ చైర్ పర్సన్ వసంత సురేశ్ దంపతులు తదితరులున్నారు.

**" అన్నా...నన్ను మీతో కలిసి పనిచేయమని దేవుడే పంపిండు.." కేసీఆర్ తో భేటీ సందర్భంగా జీవన్ రెడ్డి భావోద్వేగం**

నిరంతరం తన నియోజకవర్గం, జిల్లా ప్రజలు, రైతుల గురించి ఆలోచన చేసే రైతు నాయకుడు, తెలంగాణ తనానినికి దర్పణంగా నిలిచే మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి., తెలంగాణ సాధకుడు రైతు బాంధవుడు బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ గారి కలయిక సందర్భంగా భావోద్వేగ వాతావరణం నెలకొంది. కేసీఆర్ గారిని కలిసిన సందర్భంగా జీవన్ రెడ్డి భావోద్వేగానికి లోనయ్యారు. "తెలంగాణకు నష్టం జరుగుతున్న సమయంలో మీతో కలిసి పనిచేయాల్సిన అవసరమున్నదని, మీతో కలిసి పనిచేయమని దేవుడే నన్ను మీదగ్గరికి పంపించిండు..అన్నా. చాలా గ్యాప్ తర్వాత ఇన్నాల్లకైనా మీతో కలిసిపనిచేసే అవకాశం రావడం సంతోషంగా వుంది అన్నా.." అంటూ తన మనసు మాటను భావోద్వేగంతో మాజీ మంత్రి జీవన్ రెడ్డి వ్యక్తం చేశారు. కాగా...జీవన్ రెడ్డిగారిని అనునయిస్తూ,వారిని అప్యాయంగా దగ్గరికి తీసుకున్న కేసీఆర్ గారు, వారిని హృదయపూర్వకంగా ఆలింగనం చేసుకొని, దుశ్శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం ఇచ్చి ఆహ్వానించారు. కాసేపు ఇష్టాగోష్టి తర్వాత జీవన్ రెడ్డి బృందాన్ని లంచ్ అథిధ్యానికి కేసీఆర్ ఆహ్వానించారు.



# వక్ఫ్ బోర్డ్ బాధితులకు అండగా బిజెపి పార్టీ

- వక్ఫ్ బోర్డ్ బాధితులపై కాంగ్రెస్ సర్కార్ అక్రమ కేసులను ఖండించిన బిజెపి నేతలు.
- అక్రమ కేసులను తొలగించి, రిజిస్ట్రేషన్లు పునరుద్ధరించాలని డిమాండ్

**బోడుప్పల్, ఏప్రిల్ 10 (ప్రజాతీర్పు):**

మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్ పరిధిలో వక్ఫ్ బోర్డ్ సమస్యతో సుమారు పదివేల కుటుంబాలు కష్టపడి కొనుక్కున్న ఇంటి స్థలాలలో ఇండ్లు కట్టలేక కొందరు, తమ అవసరాలకు అమ్ముకోలేక మరికొందరు ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో బోడుప్పల్ పరిధిలోని వక్ఫ్ బోర్డ్ భూముల రిజిస్ట్రేషన్లను పునరుద్ధరించాలని ఫిబ్రవరి 22, 2026 రోజున రిజిస్ట్రేషన్ పునరుద్ధరణ సమితి ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఆరోజు ర్యాలీలో పాల్గొన్న వక్ఫ్ బోర్డ్ బాధితుల పైన పోలీసులుబిఅక్రమ కేసులు నమోదు చేసి అమాయక ప్రజలను ఇబ్బందులకి గురిచేయడం జరిగింది. సుమారు 25 మంది పైన కేసులు నమోదు చేసి, మరో ఐదు మంది పైన ఎఫ్ ఐ ఆర్ నమోదు చేసి నోటీసులు పంపారు. ఈ సందర్భంగా కేసులు నమోదు అయిన వక్ఫ్ బాధితులకు అండగా నిలిచిన బోడుప్పల్ బీజేపీ మద్దతుగా నిలిచి, అమాయక ప్రజలపై పెట్టిన కేసులను తొలగించాలని మేడిపల్లి పోలీస్ అధికారులను విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా మేడ్చల్ జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి గోనే శ్రీనివాస్ మాట్లాడుతూ ఎన్నికల ముందు దమ్మాయిగూడలో వక్ఫ్ భూములు సమస్య పరిష్కరిస్తామని హామీ ఇచ్చిన అప్పటి ఎంపీ ఇప్పటి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారం వచ్చాక ఉల్టా వక్ఫ్ బోర్డు బాధితుల పైన కేసులు పెట్టి వేధించడం సిగ్గుచేటని, తక్షణమే కాంగ్రెస్ సర్కార్ వర్క్ బోర్డ్ ను తొలగించి అమాయక ప్రజలకు అండగా నిలబడాలని, తక్షణమే వక్ఫ్ బోర్డ్ పరిధిలో రిజిస్ట్రేషన్ లను పునరుద్ధరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తల్లారి రవి, సామల పవన్, తుప్పత్ ఆనంద్, బానుకుంటా వేణు, మహేష్ దూబే, తదితరులు వక్ఫ్ బోర్డ్ బాధితులకు భరోసా కల్పించారు.

# మేళ్లచెరువులో భూదాన భూమి అన్యాక్రాంతంపై

### హుజూర్ నగర్ కోర్టు నోటీసులు జారీ

- సిసిఎల్ఏ కమిషనర్ సహా 11మంది అధికారులకు, మై హోమ్ సిమెంట్స్,కీర్తి సిమెంట్స్ యాజమాన్యానికి నోటీసులు జారీ
- మండల్ లీగల్ సర్వీస్ అథారిటీ హుజూర్నగర్ వద్ద ఫిర్యాదు చేసిన స్థానిక న్యాయవాది కమతం నాగార్జున
- నోటీసులు జారీ చేస్తూ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి లక్ష్మి శారద

**సూర్యాపేట ఏప్రిల్ 10 (ప్రజాతీర్పు)**




మేళ్లచెరువు రెవిన్యూ సర్వేనెంబర్ 1057లో 150 ఎకరాల పేదలకు చెందిన భూధాన్ భూమిని మైహోమ్ సిమెంట్ పరిశ్రమ,కీర్తి సిమెంట్ పరిశ్రమ యాజమాన్యాలు అక్రమంగా ఆక్రమించి, అక్రమనిర్మాణాలు చేపడుతున్నారని,వారికి ప్రభుత్వ అధికారులు వత్తాసు పలుకుతున్నారని,ప్రభుత్వ అధికారులపై తక్షణమే చర్యలు తీసుకొని కోరుతూ స్థానిక న్యాయవాది కమతం నాగార్జున మండల్ లీగల్ సర్వీస్ అథారిటీ మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి లక్ష్మీశారద ముందు ఇటీవల ఫిర్యాదు చేశారు. భూదాన్ బోర్డ్ సెక్రటరీ,సీసీఎల్ఏ కమిషనర్, జిల్లా కలెక్టర్ సూర్యాపేట,ఆర్డీవో హుజూర్ నగర్, తాసిల్దార్ మేళచెరువు,పంచాయతీ కార్యదర్శి, మేళ్లచెరువు, జిల్లా పంచాయతీ అధికారి సూర్యాపేట,ఎస్సై మేళ్లచెరువు,జిల్లా ఎస్పీ సూర్యాపేట,కీర్తి సిమెంట్స్,మై హోమ్ సిమెంట్స్ ఎండి లతో కలిపి మొత్తం 11 మంది పై లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు.అయితే గత 10 సంవత్సరాలుగా 150 ఎకరాల భూదాన్ భూములను సిమెంట్ కంపెనీలు ఆక్రమించి అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని ఇట్టి ఆక్రమణలకు ప్రభుత్వ అధికారులు వత్తాసు పలుకుతున్నారని, వారిపై చర్యలు తీసుకోవాలని గతంలోని హుజూర్ నగర్ కోర్టులో ఫిర్యాదు చేసినట్లు కమతం నాగార్జున తెలిపారు.రాష్ట్ర సర్వోన్నత న్యాయస్థానం నందు కేసు పెండింగ్లో ఉండటం వల్ల గతంలో కోర్టు ఎటువంటి చర్యలు తీసుకోకపోగా హైకోర్టులో కేస్ పెండింగ్లో ఉండగా ఈ కోర్టు ఎటువంటి చర్యలు తీసుకోలేమని స్పష్టం చేసింది.ఇటీవల హైకోర్టు కేసులో తుది తీర్పు వెలువడటంతో,మరల భూదాన్ భూముల ఆన్యాక్రాంతం విషయం వెలుగులోకి వచ్చింది.ఈ మేరకు మేళ్లచెరువులో 150 ఎకరాల భూదాన్ భూముల అన్యాక్రాంతం పై మరల స్థానిక న్యాయవాది హుజూర్నగర్ మండల్ లీగల్ సర్వీస్ అథారిటీ జడ్జి వద్ద ఫిర్యాదు చేశారు.ఈ ఫిర్యాదుపై వాదనలు విన్న సదరు సూర్యాపేట జిల్లా ప్రధాన న్యాయమూర్తి ప్రతివాదులకు నోటిసులు జారీ చేయాలని ఉత్తర్వులు జారీ చేశారు. ఏప్రిల్ 28వ తేదీన కోర్టు హాజరై తమ సమాధానం దాఖలు చేయాల్సిందిగా నోటీసులో పేర్కొన్నారు.

# పార్ట్ టైమ్ జాబ్ పేరుతో రూ. 60 వేల టోకరా.

### సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడ్డ కాపులపల్లి మహిళ ఫిర్యాదు.

**జమ్మికుంట ఏప్రిల్ 10 ప్రజాతీర్పు**




ఆన్‌లైన్ పార్ట్ టైమ్ ఉద్యోగాల పేరుతో అమాయ కులను ఊబిలోకి దించుతున్న సైబర్ నేరగాళ్లు తాజాగా మరో మహిళను నిలువునా ముంచారు. టాస్కుల పేరుతో నమ్మించి సుమారు 60 వేల రూపాయలు కాజేశారు. వివరాల్లోకి వెళితే కాపులపల్లి కోరపల్లి గ్రామానికి చెందిన పల్లె అంజలి (25), భర్త బైరెడ్డి విక్రమ్ రెడ్డి, గత నెల 10వ తేదీన ఇన్‌స్టాగ్రామ్‌లో పార్ట్ టైమ్ ఉద్యోగాల కోసం వెతుకుతుండగా ఒక ప్రకటన కనిపించింది. అందులో ఇచ్చిన వివరాల ప్రకారం సంప్రదించగా.. ఆన్‌లైన్ టాస్కులు పూర్తి చేసి, రివ్యూలు పోస్ట్ చేస్తే ఒక్కో టాస్కుకు రూ. 200 చెల్లిస్తామని నమ్మబలికారు. అనంతరం బాధితురాలిని ఒక టెలిగ్రామ్ గ్రూపులో చేర్చారు.

**నమ్మించి నగదు కాజేసిన వైనం**

మొదటి రోజు కొన్ని టాస్కులు పూర్తి చేసిన తర్వాత, మార్చి 11న మధ్యాహ్నం సుమారు 3:46 గంటలకు నిందితులు బాధితురాలికి ఫోన్ చేశారు. మరో టాస్కులో భాగంగా రూ. 20,000 చెల్లించాలని, ఆ నగదును తిరిగి ఇచ్చేస్తామని నమ్మించడంతో అంజలి ఫోన్ పే ద్వారా నగదు పంపింది. ఆ వెంటనే మరోసారి రూ. 40,000 డిపాజిట్ చేయించుకున్నారు. ఆ తర్వాత కూడా "మీ అకౌంట్ ఫ్రీజ్ అయ్యింది, దానిని అన్‌ఫ్రీజ్ చేయాలంటే మరో రూ. 70,000 కట్టాలి" అని అడగడంతో బాధితురాలు తాను మోసపోయానని గ్రహించి.వెంటనే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్‌కు ఫిర్యాదు చేసిన బాధితురాలు, శుక్రవారం ఏప్రిల్ 10వ తేదీన స్థానిక పోలీస్ స్టేషన్‌లో రాతపూర్వక ఫిర్యాదును అందజేశారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



# మైతాపూర్‌లో ప్రధానోపాధ్యాయుడిని వెంటనే అరెస్ట్ చేయాలని ధర్నా

**(కుమారస్వామి, ప్రజాతీర్పు జగిత్యాల రూరల్) ఏప్రిల్ 10**

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం మైతాపూర్ గ్రామ ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు మోహన్ రెడ్డి వేధింపులు భరించలేక పదవతరగతి విద్యార్థి దుగ్గిళ్ల అక్షయ్ గడ్డి మందు తాగి ఆత్మహత్య చేసుకుని మరణించిన విద్యార్థి కుటుంబానికి న్యాయం జరగాలని హెచ్ ఎం ని వెంటనే అరెస్ట్ చేయాలని రాయికల్ మైతాపూర్ ప్రధాన రహదారి పైన ధర్నా నిర్వహించిన యాదవ సంఘం జగిత్యాల జిల్లా అధ్యక్షులు గణవేణి మల్లేష్ యాదవ మైతాపూర్ గ్రామ వార్డ్ మెంబర్లు బుస గంగ మల్లయ్య, అనుమాండ్ల రామ సత్యనారాయణ, తోగిటి నవీన్, భూపెల్లి పరమేష్, బత్తిని శ్రీనివాస్, వంగ మల్లయ్య, రెబ్బాస్ మల్లన్న గ్రామస్తులు యాదవ సంఘ నాయకులు ప్రజా ప్రతినిధులు విద్యార్థులు మహిళలు పాల్గొన్నారు

# సమతౌల్య ఆరోగ్యానికి హోమియోపతి ఉత్తమమైన మార్గం

### ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్...

**( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) ఏప్రిల్ 10.**




మానవుని జీవన విధానం లో యోగ భాగం కావాలి. భారతదేశ సనాతన వైద్యం హోమియోపతి. ప్రపంచంలో మొదటి కటరాక్ట్ చికిత్స చేసింది సుశ్రుతుడు.. రోగం వచ్చాక చికిత్స కన్నా రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్య వైద్యానికి అధిక ప్రాధాన్యం. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలన్నదే ప్రభుత్వ ఉద్దేశం అని ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ పేర్కొన్నారు. జగిత్యాల మాతా శిశు ఆసుపత్రిలో శుక్రవారం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఆయుష్ శాఖ జగిత్యాల జిల్లా ఆధ్వర్యంలో అంతర్జాతీయ హోమియోపతి దినోత్సవం ఆయుష్ డే కార్యక్రమంలో పాల్గొన్న జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్. అంతకుముందు హోమియోపతి వైద్య సృష్టి కర్త డా. సి. ఎఫ్. ఎస్. హెన్మాన్ జయంతి ని పురస్కరించుకుని వారి చిత్ర పటానికి నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ సమీండ్ల వాణి శ్రీనివాస్, డి ఎం హెచ్ ఓ సుజాత,డిప్యూటీ డి ఎం ఎచ్ ఓ శ్రీనివాస్, సూపరిండెంట్ డా.కృష్ణ మూర్తి,మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డా.సునీల్, ,డా.నరేష్,కౌన్సిలర్ లు ప్రశాంత్ రావు, దుమాల రాజ్ కుమార్,సర్పంచ్ మోహన్ రెడ్డి, ఎ ఓ మెప్మ శ్రీనివాస్,నాయకులు కోటేశ్వర రావు, ప్రవీణ్ రావు,నాయకులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# హుజూరాబాద్‌లో వేస్ట్ టు ఎనర్జీ ప్రాజెక్టును రద్దు చేయాల్సిందే

- ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని కోరిన ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి
- హుజూరాబాద్ ప్రాంత ప్రజల డిమాండ్ ను పరిగణలోకి తీసుకోండి

**కరీంనగర్, ఏప్రిల్ 10 (ప్రజాతీర్పు)**



కరీంనగర్ వరంగల్ ఉమ్మడి జిల్లాల చెత్తను సేకరించి హుజూరాబాద్ లో నిర్మించ తలపెట్టిన వేస్టు టు ఎనర్జీ ప్రాజెక్టును తక్షణమే రద్దు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని హుజరాబాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి కోరారు.

శుక్రవారం నాడు హైదరాబాదులోని సచివాలయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావును ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి కలిసి ప్రత్యేకంగా హుజురాబాద్ లో ఏర్పాటు చేయనున్న డంపింగ్ యార్డ్ ఏర్పడడం వల్ల జరిగే పరిణామాలను ఎమ్మెల్యే వివరించారు. ఆసియా ఖండంలోనే దాన్య విత్తన ఉత్పత్తికి ఆధారమైన హుజురాబాద్ ప్రాంతంలో వేస్టు ఎనర్జీ ప్రాజెక్టును ఏర్పాటు చేయడం వల్ల వాతావరణ కాలుష్యం ఏర్పడి రైతన్నలు తీవ్రంగా నష్టపోయే పరిస్థితి ఉత్పన్నమవుతుందని ఆయన ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శికి వివరించారు. ఇప్పటికే దేశంలో వేస్ట్ టు ఎనర్జీ ప్రాజెక్టుల ద్వారా విద్యుత్తును ఉత్పత్తి చేసే విధానం వల్ల ప్రజా జీవనంపై అనేక దుష్ప్రభావాలు ఏర్పడుతున్నాయని హుజూరాబాద్ లో కూడా ప్రజలు డంపింగ్ యార్డ్ వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఆందోళనకు దిగుతున్నారని గత 17 రోజులుగా హుజురాబాద్ అంబేద్కర్ చౌరస్తా వద్ద ప్రతిరోజు అన్ని వర్గాల ప్రజలు డంపింగ్ యార్డులు వ్యతిరేకిస్తూ నిరసన దీక్షలు కొనసాగిస్తున్నారని ఆయన చెప్పారు. ప్రజల ఆకాంక్ష మేరకు స్థానిక శాసన సభ్యుడిని అయినా తాను హుజురాబాద్లో జేఏసీ ఆధ్వర్యంలో పందు పిలుపునివ్వడమే కాకుండా 24 గంటల నిరాహార దీక్షకు పూనుకున్నానని ఆయన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వివరించారు.. హుజురాబాద్ తడి బోర్డుపై డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేస్తే ప్రజలు తీవ్రంగా వ్యతిరేకించే పరిస్థితులు ప్రభుత్వం ఏర్కోక తప్పదని, గ్రామ గ్రామాన డంపింగ్ యార్డ్ ను వ్యతిరేకిస్తూ గ్రామపంచాయతీలు మున్సిపాలిటీలు ఇప్పటివరకే తీర్మానాలు చేసి ప్రభుత్వానికి పంపించారని అని తెలిపారు. డంపింగ్ యార్డ్ వ్యతిరేక ఉద్యమం ఇప్పటివరకు శాంతియుతంగా జరుగుతున్నదని ప్రజల ఆలోచనకు విరుద్ధంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటే హుజురాబాద్ ప్రజలు క్షమించరని ఇంకా ఉద్యమం తీవ్రతరం చేస్తారని అని చెప్పారు. వెంటనే హుజురాబాద్ ప్రాంత ప్రజల అభీష్టాన్ని గౌరవించి డంపింగ్ యార్డ్ ఏర్పాటు ను రద్దు చేస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటనలు చేయాలని ఆయన కోరారు, అదేవిధంగా నియోజకవర్గంలోని కలువల ప్రాజెక్టుకు వెంటనే నిధులు మంజూరు చేయాలని, ఆయన కోరారు



## విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయాలి

**పెద్దపల్లి, ఏప్రిల్ 10 ( ప్రజా తీర్పు ) :**

విద్యుత్ రంగంలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయాలని కార్మిక సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం మల్యాలపల్లి సబ్‌స్టేషన్ వద్ద ఆర్టిజన్ కార్మికులు నిర్వహించిన నిరసన కార్యక్రమానికి వెళ్లి వారు సంఘీభావం తెలిపారు.తెలంగాణ ఉద్యమ సమయంలో విద్యుత్ కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా, వారిని ఆర్టిజన్లుగా మార్చే స్టాండింగ్ రూల్స్ తీసుకురావడాన్ని వ్యతిరేకిస్తూ రాష్ట్రవ్యాప్తంగా విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులు ఈ నెల 8 నుంచి సమ్మె చేస్తున్నారని తెలిపారు. ఈ సమ్మెకు ఐఎఫ్‌టీయూ, టీయూసీఐ, ఏఐఎఫ్‌టీయూ సంఘాలు సంపూర్ణ మద్దతు ప్రకటించినట్లు నాయకులు పేర్కొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా సుమారు 23 వేల మంది విద్యుత్ కార్మికులు సమ్మెలో పాల్గొంటున్నారని, వారి సమస్యలను ప్రభుత్వం అత్యవసరంగా పరిష్కరించాలని కోరారు.వేసవి కాలంలో విద్యుత్ డిమాండ్ అధికంగా ఉండే సమయంలో కార్మికులు సమ్మెకు దిగడం రాష్ట్రానికి నష్టకరమని పేర్కొన్నారు. కార్మికుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం సానుకూలంగా పరిగణించి, రెగ్యులర్ కార్మికులకు వర్తించే విధంగా నిబంధనలు అమలు చేయాలని డిమాండ్ చేశారు.సమస్యలు పరిష్కరించకపోతే ఇతర రంగాల కార్మికులను కూడా ఉద్యమంలో భాగం చేస్తామని హెచ్చరించారు.కార్మిక వ్యతిరేక విధానాలను ప్రభుత్వం విరమించుకోవాలని, ఐక్య పోరాటాల ద్వారానే సమస్యలకు పరిష్కారం సాధ్యమని నాయకులు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో కార్మిక సంఘాల నాయకులు కలవల రాయమల్లు, ధర్మాజీ నరసయ్య తదితరులతో పాటు ఆర్టిజన్ కార్మికులు పాల్గొన్నారు.




## యోగాతో సంపూర్ణ ఆరోగ్యం కలెక్టర్ : ప్రతిమా సింగ్

### మా నవ శక్తులన్నింటినీ ఏకం చేసి ఏకాగ్రత సాధించడం యోగాకే సాధ్యం

**మెదక్, ఏప్రిల్ 10 (ప్రజా తీర్పు ):**

శుక్రవారం ఉదయం మెదక్ జిల్లా కేంద్రంలోని ఇందిరా గాంధీ స్టేడియంలో 'ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక' హెల్త్ వీక్ లో భాగంగా. యో గా కార్యక్రమం ,ప్రపంచ హోమియోపతి ( ఆయుష్ డే ) కు జిల్లా కలెక్టర్ ప్రతిమసింగ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు అదనపు కలెక్టర్ నగేష్ , మెదక్ ఆర్డీవో రమాదేవి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీరామ్ , డి సి హెచ్ ఎస్ డాక్టర్ శివ దయాల్ , మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి విజయ, డీఎస్పీ ప్రసన్నకుమార్ , జిల్లా రవాణా శాఖ అధికారి వెంకటస్వామి వశిష్ట యోగా కేంద్రం ప్రసిద్ధ యోగా గురువులు ఆకుల రవి, పతంజలి యోగ గురువు మనోరంజని, తో కలిసి హాజరై కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. యోగా గురువు ఆకుల రవి అధికారులతో ఆసనాలు చేయించారు. అనంతరం కలెక్టర్ జిల్లా అధికారులు పోలీస్ యంత్రాంగం ఆయుష్ సిబ్బంది, క్రీడాకారులు క్రీడాభిమానులతో కలిసియోగాసనాలు వేసి అందర్నీ ఉత్తేజపరిచారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ వయో, లింగ భేదం లేకుండా అందరూ యోగాను సాధన చేయాలన్నారు..పురాతన కాలం నుం చి యోగాసనాలకు ఎంతో ప్రాముఖ్యత ఉందని, మా నవ శక్తులన్నింటినీ ఏకం చేసి ఏకాగ్రత సాధించడం యోగాకే సాధ్యమన్నారు. యోగ అనేది శారీరక, మానసిక మరియు ఆధ్యాత్మిక ఆరోగ్యానికి ఎంతో ఉపయోగకరమైన సాధనంగా గుర్తించబడిందని, రోజువారీ జీవితంలో యోగాను అలవాటు చేసుకోవడం ద్వారా ఒత్తిడి తగ్గి, శరీరానికి శక్తి మరియు మనసుకు ప్రశాంతత లభిస్తాయని, యోగా మన శరీరానికి, మనసుకు సమతుల్యతను అందించే సాధనమని తెలిపారు. యోగా సాధన ద్వారా జీవనశైలిలో మార్పు వస్తుందని, అనేక వ్యాధులను నివారించుకోవచ్చని తెలిపారు. ముఖ్యంగా విద్యార్థులు, ఉద్యోగులు మరియు వృద్ధులు యోగాను నిత్య జీవితంలో భాగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత ఇతర శాఖల అధికారులు పతంజలి, వశిష్ట యోగా సంస్థ ప్రతినిధులు, క్రీడాకారులు ఇతర ప్రభుత్వ విద్యార్థినిలు వ్యాయామ ఉపాధ్యాయులు, క్రీడాకారులు క్రీడాభిమానులు, తదితరులు పాల్గొన్నారు.




## ఆర్టిజన్ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

### చర్చలకు పిలిచి హామీలు అమలు చేయాలని డిమాండ్

**పెద్దపల్లి, ఏప్రిల్ 10 (ప్రజా తీర్పు)**

ఆర్టిజన్ కార్మికులు మూడు రోజులుగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వం స్పందించకపోవడం దుర్మార్గమని, వెంటనే చర్చలకు పిలిచి ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఆర్టిజన్ జేఏసీ చైర్మన్ తూళ్ల నాగరాజు డిమాండ్ చేశారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.ప్రభుత్వం దిగివచ్చి విద్యుత్ శాఖలో పనిచేస్తున్న ఆర్టిజన్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించే వరకు నిరవధిక సమ్మెను విరమించే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు ప్రస్తుత ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పాదయాత్రలో ఆర్టిజన్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చినప్పటికీ, రెండేళ్లు గడిచినా అమలు చేయలేదని విమర్శించారు.రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా ఏపీఎస్ఈబీ నిబంధనలు తమకు కూడా వర్తింపజేయాలని, విద్యార్హతల ఆధారంగా కన్వర్షన్ చేయాలని, 2016 నుంచి మిగిలిపోయిన కార్మికులు, అన్‌మ్యాన్డ్ కార్మికులను ఆర్టిజన్లుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. ఒకే సంస్థలో పనిచేస్తున్న అందరికి ఒకే రూల్స్ అమలు చేయాలన్నదే తమ ప్రధాన డిమాండ్ అని తెలిపారు.ఈ కార్యక్రమంలో జేఏసీ కో కన్వీనర్ ఈ ప్రసాద్, పెద్దపల్లి జిల్లా కన్వీనర్ ఎస్‌డీ కలీమొద్దిన్, నాయకులు ఎన్ సతీష్‌రావు, ఎస్ రవి, ఎస్ నర్సింగం సింగమల్ల తదితరులు పాల్గొన్నారు.



## ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ హుండీ లెక్కింపు

- ఇల్లందకుంట ఆలయంలో ముగిసిన బ్రహ్మోత్సవాల హుండీ లెక్కింపు
- 24 రోజుల్లో రూ. 20.39 లక్షల ఆదాయం.
- బంగారం, వెండి కానుకలను సమర్పించిన భక్తులు.

**జమ్మికుంట ఏప్రిల్ 10 ప్రజాతీర్పు**

కరీంనగర్ జిల్లా ఇల్లందకుంట మండల కేంద్రంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో నేడు హుండీ లెక్కింపు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఇటీవల జరిగిన బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులు తమ మొక్కులను భారీగా చెల్లించుకున్నారు. మార్చి 17 నుండి ఏప్రిల్ 10వ తేదీ వరకు, అంటే గత 24 రోజులకు సంబంధించిన హుండీ ఆదాయాన్ని ఆలయ అధికారులు లెక్కించారు. ఈ కాలంలో స్వామివారికి నగదు రూపంలో రూ. 20,39,551 (ఇరవై లక్షల ముప్పై తొమ్మిది వేల ఐదు వందల యాభై ఒకటి) ఆదాయం లభించింది. నగదుతో పాటు భక్తులు తమ భక్తిని చాటుకుంటూ 6 గ్రాముల మిశ్రమ బంగారం, 225 గ్రాముల మిశ్రమ వెండి వస్తువులను కానుకలుగా సమర్పించారు.కరీంనగర్ డివిజన్ పరిశీలకులు పి. సత్యనారాయణ ప్రత్యక్ష పర్యవేక్షణలో ఈ లెక్కింపు ప్రక్రియ పారదర్శకంగా సాగింది.ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి కందుల సుధాకర్, ప్రధాన అర్చకులు శేషం వంశీధరాచార్యులు, మడికొండ నవీన్ కుమార్ శర్మ పాల్గొన్నారు. అలాగే ఆలయ సిబ్బంది మోహన్, మల్లారెడ్డి, సురేందర్ రావు, రమేష్, రాజు, ప్రవీణ్ ఇతర భక్తులు ఈ లెక్కింపులో భాగస్వాములయ్యారు.

## కలెక్టరేట్‌లో చలివేంద్రం ప్రారంభం

**పెద్దపల్లి, ఏప్రిల్ 10 (ప్రజా తీర్పు):**



వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని కలెక్టరేట్‌కు వచ్చే ప్రజల సౌకర్యార్థం సమీకృత జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని అదనపు కలెక్టర్ డి. వేణు శుక్రవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎండలు అధికంగా ఉన్న నేపథ్యంలో కార్యాలయాలకు వచ్చే ప్రజలకు దాహార్తి తీర్చేందుకు ఈ చలివేంద్రం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. సామాజిక బాధ్యతతో ఇటువంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు.ప్రజలు వడదెబ్బకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, అత్యవసరమైతే తప్ప మధ్యాహ్న సమయంలో బయటకు రావద్దని సూచించారు. చలివేంద్రంలో ప్రతిరోజూ స్వచ్ఛమైన త్రాగునీరు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత సిబ్బందికి ఆదేశించారు.ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి బి. ప్రకాశ్, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఆర్టీసీ స్వీపింగ్ కార్మికులను విధుల్లోకి తీసుకోవాలని డీఎంకు వినతి పత్రం

**మంథని, ఏప్రిల్ 10 (ప్రజా తీర్పు)**

ఉద్యోగాల కుదింపు పేరుతో తొలగించిన ఆర్టీసీ స్వీపింగ్ కార్మికులను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో మంథని ఆర్టీసీ డీఎంకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు బూడిద గణేష్ మాట్లాడుతూ.. ఆర్టీసీ యాజమాన్యం ఉద్యోగాల కుదింపు పేరుతో బస్టాండ్ అలాగే డిపోలో పనిచేస్తున్న మహిళా స్వీపింగ్ కార్మికులను తొలగించడం అన్యాయమని అన్నారు. రోజు పని చేస్తేనే పూట గడవని పరిస్థితుల్లో ఉన్న కష్టజీవులను తొలగించడం వారి జీవనోపాధిపై తీవ్ర ప్రభావం చూపుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. అనేక సంవత్సరాలుగా తక్కువ వేతనాలతో డిపో అలాగే బస్టాండ్ ప్రాంగణాలను పరిశుభ్రంగా ఉంచుతున్న కార్మికులను తొలగించడం పిచ్చుక మీద బ్రహ్మాస్త్రం వేయడమేనని అన్నారు. కార్మిక కుటుంబాల పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని తొలగించిన స్వీపింగ్ కార్మికులను యథావిధిగా కొనసాగించి వెంటనే విధుల్లోకి తీసుకోవాలని ఆర్టీసీ యాజమాన్యాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఏల్పుల సురేష్, స్వీపింగ్ కార్మికులు రాజేశ్వరి, వెంకటమ్మ, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## పుష్కర ఘాట్ల రోడ్లు గడువులోగా పూర్తి చేయాలి

### మంథని ఘాటు వద్ద హెలిప్యాడ్ ఏర్పాటు సూచన

**పెద్దపల్లి, ఏప్రిల్ 10 (ప్రజా తీర్పు):**



పుష్కరాల సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఘాట్లకు వెళ్లే రహదారులను నిర్ణీత సమయంలోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అధికారులను ఆదేశించారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఇంజనీరింగ్ చీఫ్ మోహన్ నాయక్‌తో కలిసి ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్, నీటిపారుదల శాఖ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు.జిల్లాలోని మంథని, గోలివాడ, గోదావరిఖని పుష్కర ఘాట్లకు వెళ్లే రోడ్ల పనులను వేగవంతం చేయాలని సూచించారు. పుష్కరాల సమయంలో గోలివాడ సమ్మక్క సారలమ్మ జాతర వద్ద రోజుకు సుమారు 30 వేల మంది భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున శాశ్వత అభివృద్ధి పనులు చేపట్టాలని అన్నారు. గోదావరిఖనిలో జరుగుతున్న పనుల్లో 50 శాతం పూర్తయ్యాయని, అక్కడ స్నానాల ఘాట్, కళ్యాణకట్ట, పిండప్రదాన స్థలాల ఏర్పాట్లు లక్ష మంది భక్తులను దృష్టిలో ఉంచుకుని చేపట్టాలని తెలిపారు. సుందిళ్ల గ్రామంలోని లక్ష్మీ నరసింహస్వామి దేవాలయం వద్ద రోడ్ల మరమ్మత్తులు, బ్యారేజ్ వద్ద రోడ్డు విస్తరణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. మంథని గౌతమేశ్వర ఆలయం వద్ద పుష్కరాల సమయంలో రోజుకు రెండు లక్షల మంది భక్తులు వచ్చే అవకాశం ఉందని, సురబండేశ్వర్ స్వామి ఆలయం నుంచి శివాలయం వరకు ఉన్న ఘాట్ వద్ద ఇన్–అవుట్ సౌకర్యాలు కల్పించాలని అన్నారు.మంథని పట్టణంలోని దేవాలయాలకు అంతర్గత రహదారులు నిర్మించాలని, పుష్కర ఘాటు వద్ద హెలిప్యాడ్ ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశించారు.ఈ సమావేశంలో ఆర్ అండ్ బి ఈఈ బావ్ సింగ్, మంథని మున్సిపల్ కమిషనర్ మనోహర్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# మా ఉద్యోగాలను క్రమబద్ధీకరించాలి

- ఒకే సమస్య ఒకే సర్వీస్ రూల్ అమలు చేయాలి
- ఆర్టిజన్ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలి
- జేఏసీ ఆధ్వర్యంలో వంట వార్పు ,కళ్లకు గంతలు కట్టి నిరసన తెలపడం జరిగింది

**పటాన్ చేరు, ఏప్రిల్ 10 (ప్రజాతీర్పు)**



విద్యుత్ ఆర్టిజన్, మీటర్ రీడర్లను, పీస్ రేట్ కార్మికులను, ప్రభుత్వఉద్యోగులుగా గుర్తించాలని మూడవరోజు నిరవధిక సమ్మెలో భాగంగా పటాన్చెరు డివిజన్ కార్యాలయం ఎదుట వంటావార్పు మరియు కళ్ళకు గంతలు కట్టుకొని నిరసన తెలుపడం జరిగింది. అనంతరం రాష్ట్ర డివిజన్ జేఏసీ నాయకులు భూపాల్ రెడ్డి ,పర్వయ్య ,రఘు మాట్లాడుతూ ఒకే సమత్సలో రెండు రూల్స్ అమలు చేయడం కరెక్ట్ కాదని, చేస్తున్న పని ఒకటే అయినప్పుడు రెండు రూల్స్ అమలు చేయడాన్ని తప్పు పట్టారు ఒకే సంస్థలో ఒకే పని చేస్తున్నప్పుడు రెండు రూల్స్ అమలు చేసి బ్రిటిష్ కాలం నాటి రూల్స్ ను అమలు చేసి కార్మికుల జీవితాలతో శ్రమ దోపిడీకి గురిచేస్తున్న యాజమాన్యం ప్రభుత్వం దిగి వచ్చేవరకు నిరవధిక సమ్మె కొనసాగుతుందని తెలిపారు అప్పటి కాంగ్రెస్ సీఎల్పీ నేత భట్టి విక్రమార్క ఆర్టిజన్ కార్మికుల సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించారు పాదయాత్రలో హామీ ఇచ్చారు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత తమ హక్కులను నెరవేర్చేందుకు ప్రభుత్వం బాధ్యత తీసుకుంటుందని అన్నారు ఈరోజు ప్రభుత్వం బాధ్యతలు చేపట్టిన తర్వాత విద్యుత్ శాఖ మంత్రిగా పనిచేస్తున్న భట్టి విక్రమార్క గారు మాట మార్చడం బాగోలేదని విద్యుత్ కార్మికులను పట్టించుకోవడంలేదని తెలిపారు విద్యుత్ సమస్యలు ఏదైనా తలెత్తే మాత్రం యాజమాన్యం ప్రభుత్వం పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందని తెలిపారు ఈ కార్యక్రమానికి జిల్లా జేఏసీ నాయకులు పలు యూనియన్ల సంఘాల అధ్యక్షులు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో గోపి, సాయి గౌడ్, విష్ణు నరసింహ, అక్షయ్, ముజీబ్, సత్యం గౌడ్, శ్రీకాంత్ కార్మికులు పాల్గొన్నారు.

# ఘనంగా కేఎస్ పీపీ 4వ స్నాతకోత్సవం

- ముఖ్య అతిథిగా నీతి ఆయోగ్ పూర్వ సీఈవో
- 35 మంది పట్టాల ప్రదానం నలుగురు ప్రతిభావంతులకు బంగారు పతకాలు బహుకరణ




**పటాన్ చేరు, ఏప్రిల్ 10 (ప్రజాతీర్పు)**

కౌటిల్యా స్కూల్ ఆఫ్ పబ్లిక్ పాలసీ (కేఎస్ పీపీ) తన నాలుగో స్నాతకోత్సవాన్ని ఏప్రిల్ 10, 2026న హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో ఘనంగా నిర్వహించింది. ఈ కార్యక్రమం ఒక లాంఛనప్రాయ విద్యా ఊరేగింపు (అకడమిక్ ప్రొసెషన్)తో ప్రారంభమై, సందర్భానికి తగ్గ గౌరవప్రదమైన వాతావరణాన్ని కల్పించింది. ఈ వేడుకలో నీతి ఆయోగ్ పూర్వ ముఖ్య కార్యనిర్వహణాధికారి, భారతదేశపు జీ-20 షెర్పా అమితాబ్ కాంత్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తన ప్రసంగంలో, ఆయన నూతన ఆవిష్కరణలు, సమగ్రత, దేశ నిర్మాణానికి ప్రాధాన్యత నిస్తూ, ప్రజా విధానం, పరిపాలనకు అర్థవంతంగా దోహదపడాలని పట్టభద్రులైన విద్యార్థులను ప్రేరేపించారు. క్షేత్రస్థాయి పరిపాలన ప్రాముఖ్యతను హైలైట్ చేస్తూ, భారతదేశ సమాఖ్య నిర్మాణంలో కీలకమైన రాష్ట్రాలు, జిల్లాలతో మమేకమవ్వాలని అమితాబ్ కాంత్ విద్యార్థులను కోరారు. తయారీ రంగంలో వాటాను పెంచడం, వ్యాపార వ్యయాన్ని తగ్గించడం ద్వారా భారతదేశాన్ని ప్రపంచ తయారీ కేంద్రంగా మార్చాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు. 'జన విశ్వాస్' (ప్రజా విశ్వాసం)కు ప్రాధాన్యతనిస్తూ, ఎగుమతులను పెంచడానికి, భారతదేశ ప్రపంచ పోటీతత్వాన్ని మెరుగు పరచడానికి విశ్వాసాన్ని బలపేతం చేయడం, వ్యాపార పరిస్థితులను మెరుగుపరచడం చాలా కీలకమన్నారు. భారతదేశ జనాభాలో దాదాపు 46 శాతం మంది వ్యవసాయంపై ఆధారపడి ఉన్నారని పేర్కొంటూ, వ్యవసాయ ఉత్పాదకతను మెరుగుపరచడం యొక్క ప్రాముఖ్యతను కూడా వివరించారు. ప్రపంచ ప్రమాణాలతో భారతదేశ వ్యవసాయ, పారిశ్రామిక పనితీరును బేరీజు వేసుకోవాలని ఆయన పట్టభద్రులను ప్రోత్సహించారు. బలమైన ఆవిష్కరణ వ్యవస్థ కోసం పిలుపునిస్తూ, పరిశోధన, అభివృద్ధిని ప్రోత్సహించాలని, స్టార్టప్ లకు మద్దతు ఇవ్వాలని, రిస్క్ క్యాపిటల్ ను పొందేందుకు వీలు కల్పించాలని అమితాబ్ కాంత్ విద్యార్థులను కోరారు. 30 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదగాలన్న భారతదేశ ఆశయాన్ని ఆయన ప్రముఖంగా ప్రస్తావిస్తూ, ఈ దార్శనికతను సాధించడంలో యువ నిపుణులు కీలక పాత్ర పోషిస్తారని పేర్కొన్నారు. భారతదేశ పురోగతిని గురించి ప్రస్తావిస్తూ, మౌలిక సదుపాయాలు, పునరుత్పాదక ఇంధనం, డిజిటల్ ప్రజా మౌలిక సదుపాయాలలో వేగవంతమైన పురోగతిని ఆయన ఉదహరించారు. డిజిటల్ చెల్లింపులలో నాయకత్వం, కోడివ్-19 వ్యాక్సినేషన్ల వంటి భారీస్థాయి ప్రజా సేవల పంపిణీని కూడా ఆయన ప్రస్తావించారు. కృత్రిమ మేధస్సు, ఆరోగ్య సంరక్షణ, పోషణ వంటి రంగాలలో డిజిటల్ పబ్లిక్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ (డీపీఐ) యొక్క పరివర్తనాత్మక సామర్థ్యాన్ని ఆయన ప్రముఖంగా ప్రస్తావించారు. వర్తమాన కాలాన్ని 'భారతదేశ దశాబ్దం'గా అభివర్ణిస్తూ, అమితాబ్ కాంత్ దేశానికి ఉన్న జనాభా పరమైన ఆధిక్యతను ఎత్తిచూపుతూ, పట్టభద్రులు ఆశావాదంతో, నూతన ఆవిష్కరణతో, దేశ నిర్మాణానికి కట్టుబడి ఉండాలని పిలుపునిచ్చారు తొలుత, ముఖ్య అతిథి, ఇతర ప్రముఖులు సాంప్రదాయబద్ధంగా జ్యోతి ప్రజ్వలన చేయడంతో ఈ వేడుక లాంఛనంగా ప్రారంభమైంది. గీతం అధ్యక్షుడు ఎం.శ్రీభరత్ తన అధ్యక్షోపన్యాసంలో, పట్టభద్రులను అభినందించి, ముఖ్య అతిథిని సత్కరించారు. కేఎస్ పీపీ సహ వ్యవస్థాపకుడు ప్రతీక్ కన్వాల్ అమితాబ్ ను పరిచయం చేశారు గీతం హైదరాబాదు అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు విద్యార్థి ప్రతినిధి సెహజానా కాంట్రాక్టర్ తో ప్రమాణ స్వీకారం ప్రతిని అందించి, ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు. మొత్తం 35 మంది విద్యార్థులకు వారి డిగ్రీలతో పాటు, విద్యా నైపుణ్యాన్ని గుర్తించే మెరిట్ పతకాలను ప్రదానం చేశారు పబ్లిక్ పాలసీ మాస్టర్స్ ప్రోగ్రామ్ లో మొదటి ర్యాంకు సాధించిన అభిజీత్ సుధీర్ రౌత్ కు అధ్యక్షుడి పేరిట నెలకొల్పిన బంగారు పతకం ఇచ్చి సత్కరించారు. ఉత్తమ క్యాప్ స్టోన్ ప్రాజెక్టుకు గాను సిమ్రాన్ కౌర్ డీన్ బంగారు పతకాన్ని అందుకున్నారు యనమండ్ర మల్లికార్జునరావు స్మారక బంగారు పతకాన్ని అభిజీత్ సుధీర్ రౌత్, అమల్ శుక్లాలకు సంయుక్తంగా ప్రదానం చేశారు. రిజిస్ట్రార్ డాక్టర్ డి.గుణశేఖరన్, గీతం ఉప కులపతి ప్రొఫెసర్ ఎర్రోల్ డిసౌజా సంతకం కోసం డిగ్రీ రికార్డులను సమర్పించారు. విద్యార్థి ప్రతినిధి అనుష్క శర్మ స్నాతకోత్సవ ప్రసంగం చేయగా, కేఎస్ పీపీ అధ్యాపకురాలు డాక్టర్ వసుధా కడ్జు వందన సమర్పణ చేశారు. కేఎస్ పీపీ డీన్ ప్రొఫెసర్ సయ్యద్ అక్బరుద్దీన్ కూడా పాల్గొన్నారు పబ్లిక్ పాలసీ, పరిపాలన రంగంలో తమ వృత్తి ప్రస్థానాన్ని ప్రారంభించనున్న పట్టభద్రుల బృందానికి ఈ కార్యక్రమం ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలిచింది



## ఎరువుల దుకాణంను ఆకస్మికంగా తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ నగేష్

**మెదక్, ఏప్రిల్ 10 ( ప్రజా తీర్పు ):**

మెదక్ జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ చిన్న శంకరంపేట మండలం గవల్లపల్లి జంగరాయిపేట లో ఎరువుల దుకాణంను ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. రికార్డులను, స్టాక్ నిల్వలు, బిల్లు పుస్తకాలు, స్టాక్ ఇన్వాయిస్ లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆదరపు కలెక్టర్ . మాట్లాడుతూ స్టాక్ రిజిస్టర్లు ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలని దుకాణ యజమానులకు సూచించారు. అనుమతుల్లేని నాసిరకం ఎరువులు విత్తనాలు, పురుగుమందులను అమ్మితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించి త్వరగా తినండి నిర్మించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## జిల్లా ప్రజలందరూ భాగస్వామ్యం కావాలి

**మెదక్, ఏప్రిల్ 10 (ప్రజా తీర్పు ):**



రోడ్డు ప్రమాదాలను తగ్గించడమే లక్ష్యంగా ఈ నెల 13వ తేదీ నుంచి 18వ తేదీ వరకు నిర్వహించనున్న "అరైవ్ అలైవ్ వీక్" కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్ పిలుపునిచ్చారు. ప్రజాపాలన--ప్రగతి ప్రణాళికలో భాగంగా చేపడుతున్న ఈ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రతి సంవత్సరం రోడ్డు ప్రమాదాల వల్ల అనేక మంది ప్రాణాలు కోల్పోతున్నారని, గ్రామీణ ప్రాంతాల్లో కూడా ట్రాఫిక్ నియమాలు, రోడ్డు భద్రతపై విస్తృత అవగాహన కల్పించడం అత్యవసరమని ఎస్పీ తెలిపారు. గ్రామ స్థాయిలో ప్రజలు చురుకుగా పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. గ్రామ సర్పంచ్ అధ్యక్షతన 8--9 మంది సభ్యులతో రోడ్ సేఫ్టీ కమిటీలు ఏర్పాటు చేయనున్నారు. రిటైర్డ్ టీచర్లు, వైద్యులు, ఆశా/అంగన్వాడీ సిబ్బంది, యువజన సంఘాలు, ప్రభుత్వ ఉద్యోగులను సభ్యులుగా చేర్చి, కనీసం ముగ్గురు మహిళలకు ప్రాధాన్యం ఇస్తారు. రోడ్డు భద్రతపై ప్రమాణ స్వీకారం నిర్వహించి, గుంతలు పూడ్చడం, ఓపెన్ వెల్స్ మూసివేయడం, పొదలు తొలగించడం వంటి చర్యలు చేపడతారు. అవగాహన కోసం వాట్సాప్ గ్రూపులు ఏర్పాటు చేయనున్నారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా ట్రాఫిక్ నిబంధనలు పాటించేందుకు ప్రతిజ్ఞ కార్యక్రమాలు నిర్వహిస్తారు. ప్రమాదాలు ఎక్కువగా జరిగే జంక్షన్లను గుర్తించి జీబ్రా క్రాసింగ్‌లు, లేన్ మార్కింగ్‌లు పునరుద్ధరిస్తారు. బ్లాక్ స్పాట్స్ వద్ద రంబుల్ స్ట్రిప్స్, వార్నింగ్ బోర్డులు, లైటింగ్ మెరుగుదల చేపడతారు. విద్యార్థుల్లో రోడ్డు భద్రతపై అవగాహన పెంచేందుకు హెల్మెట్, సీట్‌బెల్ట్ వినియోగం, సురక్షిత రోడ్డు దాటే విధానంపై ప్రదర్శనలు నిర్వహిస్తారు. స్కూల్ ప్రాంగణాల్లో వార్నింగ్ బోర్డులు ఏర్పాటు చేసి హ్యూమన్ చైన్ కార్యక్రమాలు చేపడతారు. పిల్లల ద్వారా తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తారు. సోషల్ మీడియా ద్వారా రోడ్డు భద్రతపై విస్తృత ప్రచారం చేపడతారు. డ్రైవర్ల లైసెన్సులు, వాహన పత్రాలు తనిఖీ చేసి ఆటో రిక్షాలపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తారు. ఓవర్లోడింగ్, నిర్లక్ష్య డ్రైవింగ్‌పై కఠిన చర్యలు తీసుకుంటారు. రోడ్డు ప్రమాదాల సమయంలో అత్యవసర స్పందనపై శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తారు. పోలీస్, అంబులెన్స్ సిబ్బంది, వాలంటీర్లకు ఫస్ట్ ఎయిడ్, గోల్డెన్ అవర్ ప్రాముఖ్యతపై అవగాహన కల్పిస్తారు. ట్రాఫిక్ ఉల్లంఘనదారులకు జరిమానాల బదులు కౌన్సెలింగ్ నిర్వహిస్తారు. స్కూల్ బస్సుల భద్రత తనిఖీలు చేసి, స్కూల్ జోన్‌లలో జీబ్రా క్రాసింగ్‌లు, సూచికలు ఏర్పాటు చేస్తారు. "స్లో డౌన్ – స్కూల్ జోన్" వంటి హెచ్చరికల ద్వారా విద్యార్థుల భద్రతపై ప్రత్యేక దృష్టి సారిస్తారు. ఈ కార్యక్రమం విజయవంతం కావాలంటే జిల్లా ప్రజలందరూ భాగస్వామ్యం కావాలని ఎస్పీ పిలుపునిచ్చారు. "స్పీడ్ తగ్గించు – జీవితం కాపాడు", "జాగ్రత్తగా నడపు – సురక్షితంగా చేరుకో" అనే సందేశంతో ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు.



## గొల్లపెల్లి మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ లో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి

- ఆర్థిక ఇబ్బందులు ఉన్న అన్నదాతకు అండగా సర్కార్.
- రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్.

**(కుమారస్వామి ప్రజాతీర్పు జగిత్యాల రూరల్) ఏప్రిల్ 10**

జగిత్యాల జిల్లా రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఇబ్బందిగా ఉన్నప్పటికీ రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వం డి సి ఎం ఎస్ ల ద్వారా మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులకు అండగా నిలుస్తుందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. గొల్లపెల్లి మండలంలోని వ్యవసాయ మార్కెట్ లో మక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది రైతులు ధర్మపురి నియోజకవర్గంలో అధికంగా మొక్కజొన్న సాగు చేశారని అన్నారు. ధర్మపురి నియోజకవర్గంలోని ధర్మపురి, వెల్గటూర్, బుగ్గారం, గొల్లపెల్లి, పెగడపల్లి మరియు ఎండపల్లి మండలాల్లో సీజన్ లో 4898 ఎకరాల్లో మొక్కజొన్న పంట సాగు చేశారని మంత్రి తెలిపారు. ఆరు మండలాల్లో సుమారుగా 1.46 క్వింటాళ్ల దిగుబడి వస్తుందని వ్యవసాయ అధికారులు అంచనా వేశారని మంత్రి తెలిపారు. రైతులు పెద్ద ఎత్తున పంట సాగు చేసిన నేపథ్యంలో రైతులకు మద్దతు ధర కల్పించాలని ప్రభుత్వం మక్కజోన్నల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి వివరించారు. రైతులు పండించిన పంటను దళారులు క్వింటాలుకు రూ. 1600 మాత్రమే చెల్లించి కొనుగోలు చేస్తున్నారని మంత్రి వివరించారు. రైతులకు మద్దతు ధర అందించాలని ప్రజా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తుందని మంత్రి తెలిపారు. రైతులు కొనుగోలు కేంద్రాల్లో మొక్కజొన్నలు విక్రయించి క్వింటాలుకు రూ. 2400 మద్దతు ధర పొందాలని మంత్రి కోరారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఏనాడు రైతుల సమస్యలు పట్టించుకోలేదని మంత్రి అన్నారు. ధాన్యం కొనుగోలు లో క్వింటాల్ కు నాలుగు కిలోల కోత విధించారని మంత్రి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం గడిచిన రెండు సంవత్సరాలుగా ఎలాంటి కోత లేకుండా రైతులు పండించిన పూర్తి ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని మంత్రి తెలిపారు



## పేద ప్రజల ఆరోగ్యం ప్రభుత్వ లక్ష్యం..

- అందరికీ అందుబాటులో సర్కారు వైద్యం..
- నంది మేడారంలో 30 పడకల సామాజిక ఆరోగ్య కేంద్ర్రాన్ని ప్రారంభించిన మంత్రి అడ్లూరి..

**(కుమారస్వామి ప్రజాతీర్పు జగిత్యాల రూరల్) ఏప్రిల్ 10**

పేద ప్రజలకు అవసరమైన వైద్యాన్ని అందించడం ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ధర్మారం మండలం నాకు రాజకీయంగా జన్మనిచ్చిందని.. 2006లో జెడ్పీటీసీ గా గెలిపించారని, నియోజకవర్గంలోని ఏడు మండలాల్లో ధర్మారం మండలానికి ప్రత్యేకంగా నిధులు కేటాయించి అభివృద్ధి చేస్తానని మంత్రి లక్ష్మణ్ కుమార్ అన్నారు. పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం నంది మేడారంలో 30పడకల సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తో కలిసి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్య వైద్యానికి ప్రథమ ప్రాధాన్యం ఇస్తుందని మంత్రి తెలిపారు. ధర్మారం మండలంలోని అన్ని గ్రామాలకు సౌకర్యంగా ఉంటుందని మేడారంలో 30 పడకల ఆసుపత్రి నిర్మాణం పూర్తి చేశామని మంత్రి తెలిపారు. మండల ప్రజలు మేడారంలోని ప్రభుత్వ ఆసుపత్రిని పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని మంత్రి కోరారు. ఆస్పత్రిలో వైద్యుల కొరత, మందుల కొరత లేకుండా చర్యలు తీసుకుంటానని మంత్రి హామీ ఇచ్చారు. ఆసుపత్రిలో పారిశుద్ధ్య పనుల కోసం ప్రత్యేక ఏజెన్సీని ఏర్పాటు చేసి పరిశుభ్రంగా ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ తో పాటు వైద్య ఆరోగ్యశాఖ అధికారులు క్రమం తప్పకుండా ఆసుపత్రిలో తనిఖీ చేసి ప్రజలకు అందుతున్న సేవలను గుర్తించాలని సూచించారు. ఆసుపత్రి నిర్మాణం కోసం స్థలం ఇచ్చిన దాతలను ఈ సందర్భంగా మంత్రి లక్ష్మణ్ కుమార్ అభినందించారు. ఈకార్యక్రమంలో నంది మేడారం సర్పంచి వీర్ పాల్ , స్థలదాత నర్సింగరావు తో పాటు వైద్య ఆరోగ్య శాఖ అధికారులు పాల్గొన్నారు. కార్యకర్తల గురించి కేటీఆర్ మాట్లాడడం విడ్డూరం.. పదేళ్లపాటు అధికారంలో ఉంది తెలంగాణ ఉద్యమకారులను కార్యకర్తలను పట్టించుకోని కేటీఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను పట్టించుకోవడంలేదని లో మాట్లాడడం విడ్డూరంగా ఉందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పడిన తర్వాత కేవలం కుటుంబంలోని కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు, కవితలకు మాత్రమే ఉద్యోగాలు వచ్చాయని అన్నారు. మిగిలిన ఉద్యమకారులను, కార్యకర్తలను నాటి గుండీలు పాలనలో పట్టించుకోలేదని మంత్రి అన్నారు. అధికారంలో ఉన్న సమయంలో కార్యకర్తలను పట్టించుకోని కేటీఆర్ ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను పట్టించుకోవడం లేదని చేస్తున్న ఆరోపణలు విడ్డూరంగా ఉన్నాయని మంత్రి అన్నారు. తాను సామాన్య కార్యకర్తగా ఉంటూ నేడు క్యాబినెట్ మంత్రి వరకు వచ్చానని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి పక్కన ఒక కార్యకర్త కూర్చునే అవకాశం వచ్చిందని నాడు మంత్రిగా ఉన్న కొప్పుల ఈశ్వర్ ను కేసీఆర్ ఏనాడు తన పక్కన కూర్చోబెట్టుకోలేదని మంత్రి అడ్లూరి అన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను అధిష్టానం కంటికి రెప్పలా కాపాడుకుంటుందని మంత్రి తెలిపారు.

## మహనీయుల విగ్రహాలను సగర్వంగా ఆవిష్కరించుకుందాం

### తిమ్మాపూర్ జేఏసి నేతలతో ఎమ్మెల్యే కవ్వంపల్లి

**(వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో చీఫ్ కరీంనగర్) ఏప్రిల్ 10**



కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల కేంద్రంలో ఆర్టీసీ బస్టాండ్ ముందు గత 4 ఏళ్ళ క్రితం నెలకొల్పిన బాబు జగ్జీవన్ రాం, డాక్టర్ అంబేద్కర్ విగ్రహాల ముసుగులు తొలగించి ఆవిష్కరించేందుకు ప్రభుత్వ పరమైన అనుమతులు వచ్చాయని, త్వరితగతిన మిగతా పనులు పూర్తి చేసి సగర్వంగా, ఘనంగా ఆవిష్కరణ కార్యక్రమం చేసుకుందామని మానకొండూర్ ఎమ్మెల్యే, పిసిసి ఎస్సి సెల్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ తిమ్మాపూర్ మండల రాజకీయ, ప్రజా సంఘాల జేఏసి నేతలతో పేర్కొన్నారు. సాంకేతిక కారణాలతో ఆవిష్కరణకు నోచుకోకుండా ముసుగులతో ఉన్న మహనీయుల విగ్రహాల ఆవిష్కరణకు అనుమతులు లభించినందుకు తిమ్మాపూర్ మండల రాజకీయ, ప్రజాసంఘాల జేఏసి పక్షాన శుక్రవారం ఏమ్మెల్యే ను క్యాంప్ కార్యాలయంలో కలిసి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహనీయుల విగ్రహాల సుందరీకరణ, ఆవిష్కరణ కార్యక్రమాలకు ప్రభుత్వం ద్వారా సుమారు 50 లక్షల నిధులను మంజూరు చేయించి అట్టి స్థలాన్ని సుందరంగా నిర్మింకుందామని ఎమ్మెల్యే పేర్కొన్నట్లు జేఏసి సభ్యులు తెలిపారు. విగ్రహాల ఆవిష్కరణ అనుమతుల విషయంలో ఆర్టిసి ఎండి నాగిరెడ్డి తో మాట్లాడగా సానుకూలంగా స్పందించినట్లు పేర్కొన్నారు. ఏప్రిల్ 14 న డాక్టర్ బి ఆర్ అంబేడ్కర్ జయంతి వరకు సుందరీకరణ పనులు పూర్తి కావు కాబట్టి కొంత సమయం తీసుకొని పూర్తి స్థాయిలో పనులు చేసి మంత్రులను, ముఖ్యనాయకులను, గతంలో కృషి చేసిన వారిని పిలిపించుకొని పెద్దఎత్తున కార్యక్రమం నిర్వహించుకుందామని ఎమ్మెల్యే పేర్కొనట్లు జెఏసి సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జేఏసీ కన్వీనర్లు మాతంగి శంకర్ సుగుర్తి జగదీశ్వరాచారి వంతడ్పుల సంపత్ దుండ్ర రాజయ్య సముద్రాల లక్ష్మణ్ కనకం రాములు మాజీ సర్పంచ్ లు బోయిని కొమురయ్య మేడి అంజయ్య మీసాల అంజయ్య కవ్వంపల్లి పద్మ మాతంగి లక్ష్మణ్ పోన్నాల సంపత్ కన్నం లక్ష్మణ్ అలువాల కోటి సంగుపట్ల మల్లేశం ఎంఆర్పిఎస్ అధ్యక్షులు అలువాల సంపత్ కొయ్యడ మురళి రెడ్డిగాని రాజు మామిడి అనిల్ మేకల సతీష్ కన్నం నర్సయ్య సాగర్ లింగం కుమార్ దావ అనిల్ తదితరులు పాల్గొన్నారు.



## సర్వే నెం.59 భూములపై సర్వే నిర్వహణ

### పట్టాలు మంజూరు చేయాలని రైతుల డిమాండ్

**మంథని, ఏప్రిల్ 10,( ప్రజాతీర్పు):**

ముత్తారం మండలం పోతారం గ్రామంలో సర్వే నెంబర్ 59కు చెందిన భూములపై ప్రభుత్వ అధికారులు శుక్రవారం సర్వే నిర్వహించారు. ఈ భూములపై అక్రమ పట్టాలు జరిగాయని, నిజమైన సాగుదారులకు హక్కులు కల్పించాలని గ్రామస్తులు అధికారులను కోరారు.గ్రామానికి చెందిన రైతులు, దళిత నాయకులు తెలిపిన వివరాల ప్రకారం, గత 80 ఏళ్లుగా తమ తాతల కాలం నుంచే ఈ భూములను సాగు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నామని పేర్కొన్నారు. అయితే కొందరు అపరిచితులు అక్రమంగా పట్టాలు పొందడంతో ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధి పొందుతున్నారని ఆరోపించారు.ఈ విషయంపై ఇప్పటికే జిల్లా కలెక్టర్, మండల ఎమ్మార్వోలకు వినతిపత్రాలు సమర్పించినట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో అధికారులచే సర్వే నిర్వహించడాన్ని స్వాగతిస్తూ, నిజమైన సాగుదారులకు పట్టాలు మంజూరు చేయాలని కోరారు.సర్వే కార్యక్రమంలో పాల్గొన్న ఆర్ఐ, రెవెన్యూ సిబ్బంది, గ్రామ పెద్దలు, నాయకులకు మంథని డివిజన్ దళిత నాయకుడు ఊట్ల శ్రీను కృతజ్ఞతలు తెలిపారు.

Edited Printed Published and Owned by SOYINENI MAHESH, **RNI Reg no. APTEL/2001/5268** printed at m/s Ganesh Printers Ramantapur Hyderabad, Published at m/s Bavani Publication Trust Plot No C-1/2c idl Uppal hydrabad-500039 Chieff Editor : S.Mahesh, 94946 59622, office : 8309979541, Admn office: 1-7-334 2nd floor Musherabad Hydrabad -500020